# కలం నిఘా

తెలుగు దినపత్రిక

WWW.KALAMNIGHA.COM

హైదరాబాద్ బుధవారం 9 ఏప్రిల్ 2025

సంపుటి: 15, సంచిక: 2 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam




సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించిన రేవంత్ 2




చట్టంగా మారిన...
## వక్ఫ్ సవరణ బిల్లు 2
నోటిఫికేషన్ విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం




రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో బ్రోకర్ల వ్యవస్థను
# తొలగించలేమా?
సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ
తొలిదశలో 22 కార్యాలయాల్లో ఏప్రిల్ 10 నుంచి అమలు
రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్ ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మరింత వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతి రహితంగా సేవలు అందించేందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల ఆధునీకరణ కొనసాగుతున్నదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా, డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి వేచిచూడాల్సిన అవసరం లేకుండా, కేవలం 10-15 నిమిషాల్లో ప్రక్రియ పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నామని ప్రకటించారు. మొదటి దశగా రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 22 కార్యాలయాల్లో ఈ విధానం ఏప్రిల్ 10 నుంచి అమల్లోకి రానుంది. హైదరాబాదులో ఆజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లాలో సదాశివపేట, ..మిగతా 2లో

త్వరలో 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్
## పోస్టుల భర్తీ
ట్విట్టర్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి 2

కాంగ్రెస్ బీజేపీల
# ఉమ్మడి సీఎం రేవంత్
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అన్ని విధాలా కాపాడుతున్న కేంద్ర మంత్రి బండి

తెలంగాణలో మరో భారీ కుంభకోణం వివరాలు వెల్లడిస్తానన్న కేటీఆర్
రాష్ట్రంలో నెగిటివ్ రాజకీయాలు నడుస్తున్నాయి
ఏఐ వీడియోల పేరుతో ప్రతిపక్షాలపై కేసులు
అమెరికా విధానాలతో తెలంగాణకు భారీ నష్టం
జూలాజికల్ పార్క్ నివేదికలో జింకలు, నెమళ్లు ఉన్నాయని తేలింది
బీఆర్ఎస్‌లో డిజిటల్ సభ్యత్వ నమోదు, జిల్లాల వారీగా శిక్షణా తరగతులు
బీఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా కేటీఆర్ తీవ్రమైన ఆరోపణలు




**హైదరాబాద్ ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** మాజీ మంత్రి కేటీఆర్ మరో బాంబు పేల్చేందుకు సిద్ధమయ్యారు. రెండు రోజుల్లో రాష్ట్రంలో భారీ భూ కుంభకోణాన్ని బయటపెడతానని కేసీఆర్ తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ బిజెపి ఉమ్మడి పార్టీలకు ముఖ్యమంత్రి రేవంత్ అని మండిపడ్డారు. రేవంత్ ను కాపాడేందుకు కేంద్రమంత్రి బండి సంజయ్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఏర్పాట్లు చేస్తున్న సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. హెచ్‌సీయూ భూముల వ్యవహారంతో పాటు రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిణామావలపై కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని బండి సంజయ్ కాపాడుతున్నారని కేటీఆర్ కీలక ఆరోపణలు చేశారు. రాబోయే రెండు రోజుల్లో రాష్ట్రంలో జరిగిన మరో భారీ భూ కుంభకోణాన్ని బయట పెట్టనున్నట్లు కేటీఆర్ చెప్పుకొచ్చారు. వరంగల్ దగ్గర ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ గురించి, హెచ్‌సీయూ భూముల గురించి, ప్రస్తుత రాష్ట్ర రాజకీయాల గురించి మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా అమెరికా ఆర్థిక విధానాల వల్ల దేశంలో నష్టం వాటిల్లిందని, దీనిపై మోదీ ప్రభుత్వం ..మిగతా 2లో

రెండు జాతీయ పార్టీల అధినేతలు ఢిల్లీ పెద్దల చెప్పులు మోస్తున్నారు, ఒకరు ఢిల్లీ నేతల చెప్పులు మోస్తే ఇంకొకరు ఢిల్లీకి బ్యాగులు మోస్తారని కేటీఆర్ ఎద్దేవా



రాజకీయ ప్రేరణలకు దూరంగా...
## గవర్నర్లు విధులను నిర్వర్తించాలి 2
తమిళనాడు గవర్నర్ తీరుపై సుప్రీం ఆగ్రహం
బిల్లులు తొక్కి పెట్టడం పట్ల తీవ్ర అసహనం
సుప్రీం తీర్పు నేపథ్యంలో బిల్లులన్నీ ఆమోదం



దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల
## నిందితులకు ఉరి
13 సంవత్సరాల విచారణ తరువాత న్యాయం చేసిన కోర్టులు
ట్రయల్ కోర్ట్ తీర్పును సమర్థించిన ధర్మాసనం
అప్పీల్‌ను తిరస్కరిస్తూ ఉరిశిక్ష వేసిన హైకోర్టు 2

వాలంటీర్లకు
## అనధికార వేతనాలు



వాలంటీర్లను మోసం చేసిన జగన్
వాలంటీర్ల నియామకంపై అధికారిక ఉత్తర్వులు లేవు
జీతభత్యాల విషయంలోనూ స్పష్టత లేదు
గంజాయి సాగు చేయొద్దని గిరిజనులకు పవన్ వినతి

**అరకు ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** వాలంటీర్లకు ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా వేతనాలు పెంచడంపై మొదటి క్యాబినెట్ సమావేశంలోనే చర్చించామనిడిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అయితే ..మిగతా 2లో



రాష్ట్రంలో హింసను
## ప్రోత్సహిస్తున్న చంద్రబాబు
రాష్ట్రంలో బీహార్ తరహా పరిస్థితులు
పూర్తిగా దిగజారిన శాంతిభద్రతలు
రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది
రాప్తాడులో లింగమ్య కుటుంబానికి జగన్ పరామర్శ 2

సింగపూర్‌లో పవనోవిచ్‌కు
## గాయాలు
సింగపూర్ స్కూల్‌లో అగ్నిప్రమాదం
పవన్ తనయుడు మార్క్ శంకర్‌కు గాయాలు



**అమరావతి ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ గాయపడ్డాడు. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో అతడి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. అతడితో పాటు పలువురు చిన్నారులు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈవిషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ ..మిగతా 2లో



పోర్చుగల్‌లో
## రాష్ట్రపతి పర్యటన 2

25 ఏళ్లు పూర్తిచేసుకున్న
## బీఆర్ఎస్
టీడీపీ తరవాత మాదే సీనియర్ పార్టీ
ఏడాది పాటు పార్టీ సిల్వర్ జుబ్లీ ఉత్సవాలు
ప్రధాన ప్రతిపక్ష పాత్రను బాధ్యతగా పోషిస్తున్నాం
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణలో...
## 604 కొత్త మద్యం బ్రాండ్లు
దరఖాస్తు చేసుకున్న తయారీ కంపెనీలు
దరఖాస్తుల పరిశీలన అనంతరం ప్రభుత్వం ఆమోద ముద్ర 2




## చట్టంగా మారిన... వక్ఫ్ సవరణ బిల్లు

**నోటిఫికేషన్ విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం**

**న్యూఢిల్లీ ఏప్రిల్ 8(నిఘా న్యూస్):** వక్ఫ్ చట్టానికి రాజముద్ర పడిరది. వెంటనే చట్టం అమల్లోకి వచ్చింది. పార్లమెంటులో గత వారం ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారం ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. తక్షణం ఈ చట్టం అమల్లోకి వచ్చినట్లు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వశాఖ నోటిఫికేషన్లో పేర్కొంది. గత వారంలో పార్లమెంటు ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లు-2025పై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏప్రిల్ 5న సంతకం చేశారు. దాంతో వక్ఫ్ బిల్లు చట్టరూపం దాల్చింది. వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో, రాజ్యసభల్లో చర్చ అనంతరం ఏప్రిల్ 4న ఓటింగ్ జరగడంతో రెండు సభల్లోనూ బిల్లు నెగ్గింది. లోక్‌సభలో 288-232, రాజ్యసభలో 128-95 ఓట్ల తేడాతో బిల్లు గట్టెక్కింది. తరవాత రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది.

## పోర్చుగల్‌లో రాష్ట్రపతి పర్యటన

**పోర్చుగల్ ఏప్రిల్ 8(నిఘా న్యూస్):** పోర్చుగల్- భారత్ ద్వైపాక్షిక సంబంధాలు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాయి. ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము పోర్చుగల్ పర్యటనకు వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా పోర్చుగల్ అధ్యక్షుడు మార్సెలో రెబెలో డి సౌసా లిస్బన్‌లోని పలాసియో డా అజుడాలో విందు ఏర్పాటు చేశారు. ఈ విందుకు ద్రౌపది ముర్ము మాజరయ్యారు. ఈ సందర్భంగా 'పోర్చుగల్ - భారత్ ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలకు 50 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు విభిన్న రంగాలలో సహకరించుకుంటూ డైనమిక్ భాగస్వామంగా పరిణామం చెందేందుకు దృఢంగా ఉన్నాయని ముర్ము నొక్కి చెప్పారు.

## 25 ఏళ్లు పూర్తిచేసుకున్న బీఆర్ఎస్

**టిడిపి తరవాత తమదే సీనియర్ పార్టీ**

**ఏడాది పాటు పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు**

**ప్రధాన ప్రతిపక్ష పాత్రను బాధ్యతగా పోషిస్తున్నాం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్ ఏప్రిల్ 8(నిఘా న్యూస్):** తెలుగునాట విజయవంతంగా 25 ఏండ్లు పూర్తి చేసుకున్న రెండు పార్టీలు బీఆర్ఎస్, టీడీపీ మాత్రమే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. అందుకే ఏడాది పాటు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిస్తామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. వరంగల్ ఎల్కతుర్తిలో ఎలాంటి ట్రాఫిక్ లేకుండా ప్రజలకు ఇబ్బంది కాని ప్రాంతంలో సభ నిర్వహణ జరుగుతుంది. 1200 ఎకరాల్లో పార్కింగ్‌తో పాటు సభ ఏర్పాట్లు అన్ని ఘనంగా జరుగుతున్నాయి. ఆర్టీసీ ద్వారా 3000 బస్సుల కోసం విజ్ఞప్తి చేశాను. ఆర్టీసీ సూత్రప్రాయంగా అంగీకరించింది. 27వ తేదీ ఆదివారం కావడం విద్యార్థులకు సెలవులు ఉండటం ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగవు అని కేటీఆర్ పేర్కొన్నారు. మా పార్టీ చరిత్రలో ఈ సమావేశం ఒక పెద్ద మీటింగ్ అవుతుంది. 16, 17 నెలల్కైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. జూన్, జుల్కై లో స్థానిక సంస్థల ఎన్నికలు పెడతారు అనుకుంటున్నాము, మేము రెడీగా ఉన్నాం. కేంద్రం పెట్రోలియం చార్జీలు పెంచిన దానిపై కొట్లాడతాం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కేసుల్లో ఇరికించడం గురించే రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నాడు. లగచర్ల ఘటనలో కూడా రైతుల దగ్గర నుంచే నిరసన మొదల్కైంది. భూముల విషయంలో కూడా విద్యార్థులే ఉద్యమం చేశారు. విద్యార్థులపై కేసులు ఎత్తివేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పారు.అది మేము స్వాగతిస్తున్నాం. ఎఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అన్నట్లేనా 100 ఎకరాలు చదును చేయడం వల్ల అక్కడ దిక్కు లేక రోడ్ల మీదకు జంతువులు వస్తున్నాయని వెల్లడిరచారు. 16 నెలలుగా మేము ప్రధాన ప్రతిపక్షంగా మా పని మేము చేస్తున్నాం అని అన్నారు.

## సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

**అహ్మదాబాద్ ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి అహ్మదాబాద్‌లోని సబర్మతీ ఆశ్రమం సందర్శించారు. జాతిపిత మహాత్మ గాంధీకి నివాళులర్పించారు. సబర్మతీ ఆశ్రమంలో సాగిన మహాత్మా గాంధీ జీవన విధానం, ఆశ్రమ విశిష్టతలను సీఎం అక్కడి నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో గాంధీ వాడిన చరఖాను తిప్పి దాన్ని పరిశీలించారు. అనంతరం ఆశ్రమంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. కాగా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగే రెండు రోజుల ప్రత్యేక కార్యక్రమాలు, సమావేశాల కోసం సీఎం రేవంత్ రెడ్డి గుజరాత్ వెళ్లారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం మహాత్మాగాంధీ స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా ఏర్పాటు చేసిన సబర్మతీ ఆశ్రమాన్ని విజిట్ చేశారు.

## తెలంగాణలో... 604 కొత్త మద్యం బ్రాండ్లు

**హైదరాబాద్ ఏప్రిల్ 8(నిఘా న్యూస్):** రాష్ట్రంలో మద్యం ఆదాయం పెరగడంతో ఇప్పుడు కొత్త బ్రాండ్లు కూడా రాబోతున్నాయి. మద్యం సరఫరా చేసేందుకు 604 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు తెలంగాణ అబ్కారీ శాఖ వెల్లడిరచింది. ఇందులో 331 రకాల స్వదేశీ లిక్కర్ బ్రాండ్లు కాగా 273 రకాల విదేశీ లిక్కర్ బ్రాండ్లకు దరఖాస్తుల వచ్చాయని పేర్కొంది. 47 కొత్త కంపెనీల నుంచి 386 రకాల కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు రాగా, 45 పాత కంపెనీల నుంచి 218 కొత్త మద్యం బ్రాండ్లకు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపింది. తెలంగాణలో 604 కొత్త మద్యం బ్రాండ్ల అమ్మకాల అనుమతి కోసం 92 మద్యం సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసినట్లు అబ్కారీ శాఖ తెలిపింది. దేశీయ, విదేశీ మద్యం బ్రాండ్ల కోసం టీ జీబీసీఎల్ దరఖాస్తులను ఆహ్వానిస్తూ ఫిబ్రవరి 23న నోటిఫికేషన్ జారీ చేసినట్లు పేర్కొంది. తెలంగాణలో తొలిసారిగా కొత్త మద్యం బ్రాండ్ల అమ్మకాల కోసం 47 కొత్త కంపెనీలు 386 రకాల మద్యం బ్రాండ్లకు దరఖాస్తు చేసుకున్నాయంది. ఏప్రిల్ 2వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకొనేందుకు అవకాశం కల్పించినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ సి.హరికిరణ్ వివరించారు. ఈ దరఖాస్తుల పరిశీలన అనంతరం కొత్త బ్రాండ్లకు ప్రభుత్వ ఆమోద ముద్ర పడిన తర్వాత అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు.

# రాష్ట్రంలో హింసను ప్రోత్సహిస్తున్న చంద్రబాబు

**రాష్ట్రంలో బీహార్ తరహా పరిస్థితులు**

**పూర్తిగా దిగజారిన శాంతిభద్రతలు**

**రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది.**

**రాప్తాడులో లింగమ్య కుటుంబానికి జగన్ పరామర్శ**



**అనంతపురం ఏప్రిల్ 8(నిఘా న్యూస్):** రాష్ట్రంలో బీహార్ తరహా పరిస్థితులు కనిపిస్తున్నాయని వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు, శాంతిభద్రతలు దిగజారాయి. మొత్తం రెడ్‌బుక్ పరిపాలన నడుస్తోందని మండిపడ్డారు. చంద్రబాబు ఎంత భయపెట్టినా ప్రలోభాలు పెట్టినా ఎంపీపీ ఎన్నికల్లో వైసీపీ గెలిచింది. అయితే, వైసీపీ గెలిచినచోట్ల చంద్రబాబు హింసను ప్రోత్సహిస్తున్నా రని ఆరోపించారు.రాప్తాడు నియోజకవర్గం పాపిరెడ్డిపల్లికి వెళ్లిన మాజీ సీఎం వైఎస్ జగన్, ఇటీవల హత్యకు గురైన వైసీపీ నేత కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అసలు ఏం జరిగింది,ఎంత మంది వచ్చారు. ఎవరెవరిపై దాడి చేశారు. లాంటి విషయాలపై ఆరా తీశారు. లింగమయ్య కుటుంబాన్ని ఓదార్చారు.. పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని లింగమయ్య కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సర్కార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అడుగడుగునా దౌర్జన్యాలకు పాల్పడ్డారు. రాప్తాడులో జరిగిన ఘటన బాధాకరం అన్నారు. రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలని సూచించారు.. అయితే, చంద్రబాబు ఎంత భయపెట్టినా, ప్రలోభాలు పెట్టినా ఎంపీపీ ఎన్నికల్లో వైసీపీ గెలిచిందని తెలిపారు.. ఏపీలో ఎక్కడా శాంతి భద్రతలు లేవు.. ఎన్నికలు జరిగిన 57 స్థానాల్లో టీడీపీకి బలం లేదు.. అయితే, చంద్రబాబు ఎన్ని ప్రలోభాలు పెట్టినా 39 స్థానాల్లో వైసీపీ గెలుపొందిందన్నారు.. టీడీపీకి అనుకూలంగా లేదని 7 చోట్ల ఎన్నికలు వాయిదా వేయించారని ఫైర్ అయ్యారు. రామగిరిలో తొమ్మిది ఎంపీటీసీ స్థానాలను వైసీపీ గెలిచింది.. అయినా టీడీపీ నేతలు ఎంపీపీ కోసం ప్రయత్నించి విఫలం అయ్యారన్నారు. ఈ ఘటన తర్వాత 20 మంది దాడి చేసి లింగమయ్యను హత్య చేశారని ఆవేదన వెలిబుచ్చారు. లింగమయ్య హత్య కేసులో కేవలం ఇద్దరిపైనే కేసులు పెట్టారు.. మరి, ఎస్ఐ సుధాకర్‌పై ఎందుకు చర్యలు తీసుకోరని నిలదీశారు. లింగమయ్య భార్యతో బలవంతంగా వేలిముద్ర తీసుకుని కేసును బిల్డప్ చేశారు. అసలు నిందితుల్ని వదిలేసి తూతూ మంత్రంగా ఇద్దరిపై కేసులు నమోదు చేశారని మండిపడ్డారు వైఎస్ జగన్ పోలీసులే ఇష్టం వచ్చిన స్టేట్ మెంట్ రాసుకొని, చదువురాని లింగమయ్య భార్యతో వేలిముద్ర తీసుకున్నారని విమర్శించారు. బేస్ బాల్ బ్యాట్‌తో కొట్టి చంపారు. ఈ విషయాన్ని పోలీసులు ఎక్కడా ప్రస్తావించలేదు. చిన్న కర్రలతో కొట్టారని, కేసును తప్పుదారి పట్టించేలా రాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షులను కూడా నిందితులకు సంబంధించిన వారిని తీసుకోవడం దారుణమైన విషయం అన్నారు.



## దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల నిందితులకు ఉరి

**హైదరాబాద్ ఏప్రిల్ 9(నిఘా న్యూస్):** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితులను దోషులుగా నిర్ధారించిన హైకోర్టు. వారు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడిరచింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పును జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధతో కూడిన ధర్మాసనం సమర్థించింది. అలాగే ఉరిశిక్షను ఖరారు చేసింది. సుమారు 45 రోజుల పాటు హైకోర్టు సుదీర్ఘంగా విచారణను జరిపింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిందితులు సవాల్ చేశారు. విచారణ జరిపిన ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం తీర్పును వెల్లడిరచింది. బాంబ్ బ్లాస్ట్‌లో వీరి కుట్రను గుర్తించి దోషులుగా తేల్చింది. ఈ ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెల్లడిరచింది. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పునిచ్చింది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్ ట్రాక్ కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్ భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడ్కైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాపులో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 131 మంది గాయపడ్డారు. ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హద్ది, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. దీంతోపాటు ఐదుగురు నిందితులు కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం సుమారు 45 రోజులపాటు సుదీర్ఘ విచారణ జరిపి తీర్పు వాయిదా వేసింది. మంగళవారం ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## రాజకీయ ప్రేరణలకు దూరంగా... గవర్నర్లు విధులను నిర్వర్తించాలి

**తమిళనాడు గవర్నర్ తీరుపై సుప్రీం ఆగ్రహం**

**బిల్లులు తొక్కిపెట్టడం పట్ల తీవ్ర అసహనం**

**సుప్రీం తీర్పు నేపథ్యంలో బిల్లులన్నీ ఆమోదం**




**న్యూఢిల్లీ ఏప్రిల్ 8(నిఘా న్యూస్):** తమిళనాడు శాసన సభ పంపిన పది బిల్లులను గవర్నర్ రిజర్వ్‌లో పెట్టుకోవడం అక్రమం అని, న్యాయ వ్యతిరేకమైందని, అందుకే ఆ చర్యలను పక్కన పెడుతున్నామని, ఆ బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన నాటి నుంచి వాటికి క్లియరెన్స్ దక్కినట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది. తమ బిల్లులకు గవర్నర్ అనుమతి ఇవ్వడం లేదని తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌పై కోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గవర్నర్ల చాలా చురుకుగా పనిచేయాలని కోర్టు పేర్కొన్నది. ఓ స్నేహితుడిగా, మార్గదర్శిగా, తత్వవేత్తగా గవర్నర్ పనిచేయాలని కోర్టు సూచించింది. రాజకీయ ప్రేరణతో ఆయన పనిచేయరాదని ధర్మాసనం తెలిపింది. సమస్యలు పరిష్కరించడంలో గవర్నర్ ఓ దూతలా ఉండాలని, ఓ ఉత్ప్రేరకంగా పనిచేయాలని కోర్టు చెప్పింది. రాజ్యాంగ విలువల్ని గవర్నర్లు రక్షించాలని 2020 నుంచి 2023 వరకు సుమారు 12 బిల్లులను తమిళనాడు అసెంబ్లీ, గవర్నర్ అనుమతి కోసం పంపింది. కానీ గవర్నర్ ఆ బిల్లులను నిరవధికంగా వాయిదా వేశారు. దీంతో ఆ బిల్లుల అనుమతి కోరుతూ తమిళనాడు సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే 2023 నవంబర్‌లో రెండు బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం పంపగా, మరో 10 బిల్లులు గవర్నర్ వద్దే ఉండిపోయాయి. అయితే కొన్ని రోజుల వ్యవధిల్లో మళ్లీ ఆ పది బిల్లులను రాష్ట్ర శాసనసభలో పాస్ చేయించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ అనుమతి కోరుతున్నట్లు తమిళనాడు సర్కారు తన పిటీషన్‌లో సుప్రీంకు తెలిపింది.

## త్వరలో 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

**హైదరాబాద్ ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ పునర్నిర్మాణం వైపు ప్రజా ప్రభుత్వం బలమైన అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మార్గదర్శకాలు విడుదల చేసినట్టు తెలిపారు. ఈ ప్రక్రియను 15 సంవత్సరాలుగా నిర్వహించక పోవడం నిజంగా షాకింగ్ అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ పాలనలో విద్య రంగం పట్ల చూపిన నిర్లక్ష్యం పేద బిడ్డల భవిష్యత్‌ను దెబ్బతీసిందని సీఎం విమర్శించారు. ఇది క్షమించలేని నేరమని ఆయన పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంలో గత ప్రభుత్వం విఫలమైన తీరు రాష్ట్రం అభివృద్ధికి అడ్డు పడిరదని చెప్పారు. ఈ మేరకు జరిగిన పొరపాట్లను గుర్తిస్తూ, సరిచేస్తూ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థలో గల ఖాళీలను నింపుతూ, నాణ్యతగల బోధనకు అవసరమైన మానవ వనరులను సమకూర్చే దిశగా ఈ చర్యలు ఎంతో కీలకమని వ్యాఖ్యానించారు. ఈ పోస్టుల భర్తీతో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు కొత్త ఊపిరి లభించనుంది. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందించేందుకు ఇది కీలక దశగా మారనుంది. ముఖ్యంగా పేద కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులకు ఇది ఒక రకం న్యాయం కూడా. విద్యారంగాన్ని బలోపేతం చేయడమే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి మించిన దారి అంటూ, ముఖ్యమంత్రి పేర్కొంటూ ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో బ్రోకర్ల వ్యవస్థను తొలగించలేమా?

మొదటి పేజీ తరువాయి...

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లాలో శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట వంటి ప్రాంతాల్లో ప్రారంభించ నున్నారు. ఒకేసారి ఎక్కువ దస్తావేజులు సమర్పించడం వల్ల జరిగే జాప్యాన్ని నివారించేందుకు ప్రతి కార్యాలయంలో పని వేళలను 48 స్లాట్లుగా విభజించారు. ప్రజలు వెబ్‌సైట్ ద్వారా అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని, నిర్ణీత సమయంలో హాజరై రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చు. అత్యవసరంగా రాబోయే వారికి ప్రతిరోజూ సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య ఐదు వాక్-ఇన్ రిజిస్ట్రేషన్లకు అవకాశం ఉంటుంది. స్లాట్ బుకింగ్ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు అధిక రద్దీ ఉన్న కార్యాలయాలకు అదనపు సబ్-రిజిస్ట్రార్లను నియమించనున్నట్లు మంత్రి తెలిపారు. ఉదాహరణగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు నియమించబడ్డారు. తద్వారా అక్కడ 144 స్లాట్లు అందుబాటులో ఉంటాయి. పని భారాన్ని సమతుల్యం చేయడం కోసం, అధిక రద్దీ ఉన్న మరియు తక్కువ రద్దీ ఉన్న కార్యాలయాల పరిధిని సమీక్షించి విలీనం చేస్తామని, మొదటగా చంపాపేట సరూర్ నగర్ కార్యాలయాలను విలీనం చేస్తున్నట్లు- మంత్రి వివరించారు.

## సింగపూర్‌లో పవనోవిచ్‌కు గాయాలు

మొదటి పేజీ తరువాయి...

సింగపూర్ వెళ్లనున్నారు. సింగపూర్‌లోని రివర్ వ్యాలీ షాప్‌హౌస్‌లో మంగళవారం ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ భవనంలో చిన్నారులకు క్యాంప్ నిర్వహిస్తున్నారు. రెండు, మూడు అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న సింగపూర్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్ ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. భవనం లోపల చిక్కుకున్న వారిని రక్షించి రెస్క్యూ సిబ్బంది బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో 15 మంది చిన్నారులు సహా 19 మంది గాయపడ్డారు. వీరిని స్థానిక ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ అందులో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయినట్లు సింగపూర్ మీడియా కథనాలు వెల్లడించాయి. పవన్ కుమారుడు మార్క్ శంకర్ చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో అస్వస్థతకు గురయ్యాడు. ప్రస్తుతం అతడికి ఆసుపత్రిలో చికిత్స అందుతోంది. ఈ ఘటనకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు వెల్లడిరచారు. ప్రస్తుతం పవన్ అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో ఉన్నారు. కార్యక్రమాలను రద్దు చేసుకొని సింగపూర్ వెళ్లాలని పార్టీ నేతలు ఆయనకు సూచించారు. ఇచ్చినమాట ప్రకారం గిరిజనులను కలిసి వెళ్తానని పవన్ చెప్పారు.

# వాలంటీర్లకు అనధికార వేతనాలు

మొదటి పేజీ తరువాయి...

వాలంటీర్లకు సంబంధించి గత ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి జీవోలు ఇవ్వలేదన్నారు. సరైన ఉత్తర్వు పత్రాలను, జీతభత్యాలను లేకుండానే వారిని గత ప్రభుత్వం నియమించింది. వారి వేతనాలు విచిత్రంగా ఎక్కడ నుంచి అందించిందో కూడా తెలియని పరిస్థితి కనిపించింది. నేను ఈ విషయంపై చర్చకు తీసుకురాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పరిశీలన చేసి వాలంటీర్లకు సంబంధించి ఎలాంటి అధికారిక నియామకాలు జరగలేదని గుర్తించారు. వాలంటీర్ల ఉద్యోగాల పేరుతో గత వైసీపీ ప్రభుత్వం వారిని నిలువునా వంచించిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. వాలంటీర్లను సేవ చేయడానికి తీసుకొని గౌరవ వేతనాల పేరుతో అనధికారిక చెల్లింపులు జరిపినట్లు తెలుస్తోందన్నారు. పేరుకు ప్రభుత్వ ఉద్యోగాలు అని నమ్మించి, పూర్తిగా వారు ఏ కోవలోకి చెందకుండా పని చేయించుకున్నారని స్పష్టం చేశారు. అసలు జీతాలు ఎక్కడ నుంచి వచ్చాయో వాలంటీర్లు అంతా సంఘ నాయకులను ప్రశ్నించాలని, విచిత్రమైన అకౌంటింగ్ తో యువతను నిలువునా మోసం చేసిన ఘనత గత ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. యువత జీవితాలు బాగుండాలని కలలు కనే వ్యక్తినని, వాలంటీ-ర్లను ఆదుకునే విషయంలో సరైన దారి వెతుకుతామని శ్రీ పవన్ కళ్యాణ్ గారు హామీ ఇచ్చారు. అల్లూరి సీతా రామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం కురుడి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు చెప్పిన సమస్యలు అసాంతం విన్నారు. వాటిని రాసుకున్నారు. అనంతరం సమస్యలపై అధికారులకు తగు సూచనలు చేసి పరిష్కార మార్గాలు వెతకాలని చెప్పారు. ఈ సందర్భంగా కొందరు యువత వాలంటీర్ల సమస్యలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకొచ్చారు. ఇకపోతే తన పర్యటనలో గిరిజనులు గంజాయి సాగు జోలికి వెళ్లొద్దని అన్నారు. గంజాయి కంటే తులసి, మారేడు మొక్కలు నాటడం మంచిది. మేము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం. మీకు సమస్యలు ఉంటే వాటిని తీర్చడానికి మేము పని చేస్తాం. తప్పు జరిగినప్పుడు మాట పడటానికి కూడా సిద్ధంగానే ఉన్నాం. నాకు మొదట నుంచి ప్రకృతి అంటే ప్రేమ, అడవి అంటే అభిమానం. నేను గిరిజనుడుగా పుట్టలేదు కానీ నాలో గిరిజన మనస్తత్వం ఉంది. అడవి బిడ్డల ఆక్రందన, వేదన నా మనసుకు ఎప్పుడు తాకుతూనే ఉంటాయి. వారి కష్టం నా కష్టం అనుకుంటాను. అడవి బిడ్డల ప్రేమ, అభిమానం నా మనసుకు ఎప్పుడూ తాకుతూనే ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ ఎస్.దొన్ను దొర, జనసేన నాయకులు వంపూరు గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బీజేపీల ఉమ్మడి సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి...



ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఇదే క్రమంలో రాష్ట్రంలో నెగిటివ్ రాజకీయాలు నడుస్తున్నాయని, ప్రతిపక్షాలపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు. ఇది బీఆర్ఎస్ పార్టీ చరిత్రలో అతిపెద్ద సభ అవుతుందని చెప్పుకొచ్చారు. ఈసారి డిజిటల్ మెంబర్‌షిప్ ప్రవేశపెడుతున్నామని, అన్ని జిల్లాల కార్యాలయాల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. సిల్వర్ జూబ్లీ సందర్భంగా జిల్లాల్లో నెలకో కార్యక్రమం నిర్వహిస్తామని కేటీఆర్ తెలిపారు. అమెరికా తీసుకుంటున్న కొన్ని నిర్ణయాల వల్ల స్టాక్ మార్కెట్‌లో చాలా నష్టం వాటిల్లిందని కేటీఆర్ అన్నారు. అమెరికా దుందుడుకు నిర్ణయాల వల్ల స్టాక్ మార్కెట్లో లక్షల కోట్లు నష్టపోయారని చెప్పుకొచ్చారు. దీనిపై మోదీ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దీని ప్రభావం తెలంగాణపై కూడా పడుతుందని, ఫార్మా ఎగుమతులు తగ్గి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుందని అన్నారు. తర్వాత దెబ్బ తెలంగాణపై పడబోతోందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి పెద్ద ఎత్తున ఫార్మా ఎగుమతులు ఉంటాయని గుర్తు చేసిన కేటీఆర్, వాటిపై ఎఫెక్ట్ ఉండబోతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. లగచర్ల, మూసీ పునరుజ్జీవనం, హెచ్‌సీయూ విషయంలో బాధితులే తమ వద్దకు వచ్చారని చెప్పారు. ప్రతిపక్షాలపై ఏఐ వీడియోల పేరుతో కేసులు పెడుతున్నారని అన్నారు. నెహ్రూ జూలాజికల్ పార్క్ నివేదికలోనే అక్కడ జింకలు, నెమళ్లు ఉన్నాయని తేలిందని కేటీఆర్ గుర్తు చేశారు. జంతువులకు హాని చేసిన వారిపై కచ్చితంగా కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. రెండు జాతీయ పార్టీల అధినేతలు ఢిల్లీ పెద్దల చెప్పులు మోస్తారని కేటీఆర్ విమర్శించారు. ఒకరు ఢిల్లీ నేతల చెప్పులు మోస్తే ఇంకొకరు ఢిల్లీకి బ్యాగులు మోస్తారు" అని ఆయన ఎద్దేవా చేశారు. బహిరంగ సభకు అనుమతి ఇవ్వకపోతే కోర్టుకు వెళతామని ఆయన స్పష్టం చేశారు. హెచ్‌సీయూ విషయంలో ప్రభుత్వం కోర్టులను కూడా తప్పుదోవ పట్టించిందని ఆరోపించారు. సంజయ్ దత్, సల్మాన్ ఖాన్, సైఫ్ ఆలీ ఖాన్ లాంటి వాళ్లు జింకలను చంపితే జైలుకు వెళ్లారని, మరి ఇక్కడ జింకలను చంపిన వారిపై కేసులు పెట్టలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే.. రాష్ట్రంలో జరుగుతున్న మరో భారీ భూ కుంభకోణాన్ని ఒకటి రెండు రోజుల్లో బయటపెడతానని కేటీఆర్ బాంబు పేల్చారు. హెచ్‌సీయూలో 400 ఎకరాలు మాత్రమే కాదని, దాని వెనుక వేల ఎకరాల భూముల వ్యవహారం ఉందని ఆరోపించారు. ఈ కుంభకోణంలో ఒక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారని, అన్ని వివరాలు ప్రజలకు తెలియజేస్తానని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీజేపీలకు రేవంత్ రెడ్డి ఉమ్మడి ముఖ్యమంత్రి అని రేవంత్ రెడ్డిని బండి సంజయ్ కాపాడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు.

## అంబేద్కర్ గురువు... పూలే జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

### పూలే బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ



**కరీంనగర్, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** జ్యోతిబాపూలే సంక్షేమ సంఘం కార్యాలయంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గడప కోటేష్ కుమార్, బి సి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఈరల్ల విజయ్ కుమార్ కురుమలతో కలిసి పూలే బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కడారి అయిలన్న కురుమ మీడియాతో మాట్లాడారు. మహాత్మ జ్యోతిబాపూలే ఏప్రిల్ 11న 198వ జయంతి ఉత్సవాలు ప్రభుత్వం అధికారికంగా జరుగుతున్నప్పటికీ ప్రజలలో ప్రచారం లేక, సెలవు దినం కూడా లేకపోవడం వలన ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొనలేక పోవుచున్నారన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్, పూలేను తన గురువుగా ఎంచుకున్నారంటే వారు ఎంత గొప్ప వ్యక్తో అర్ధ మవుతుందన్నారు. పూలే దంపతులు వారి జీవితాన్ని సమాజానికి త్యాగం చేసిన మహనీయులు అన్నారు. వారి చరిత్ర మన భావి తరాలకు అందించవలసిన బాధ్యత మనపై ఉన్నదన్నారు. వారి జయంతి, వర్ధంతి సమయంలో ప్రజలకు బోధించవలసిన అవసరం ఉందని కడారి ఐలయ్య పేర్కొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు

### విద్యార్థులకు టిఫిన్ బాక్సులు పంపిణీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు రవి కుమార్



**రామంతాపూర్, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు హైదరాబాద్ రామంతాపూర్ చర్చి కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో అల్లు అర్జున్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రవి కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. అంగన్వాడీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గడ్డం రవి కుమార్ ప్లేట్లు, టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ పుష్ప 2 సినిమా అంతర్జాతీయంగా సక్సెస్ కావడం ఆనందంగా ఉందన్నారు. మునుముందు ఇలాంటి సక్సెస్ లో ఎన్నో అందుకోవాలని కోరుకున్నారు. అల్లు అర్జున్ జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో అభిమానులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ అభిమానులు సాయి, దేవేంద్ర చౌదరి, నవీన్, మనోహర్, శివ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర చికిత్సకు రక్తదానం చేసిన ఓం ప్రకాష్



**కోరుట్ల, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** మేడిపల్లి మండలం లోని కట్లేకుంట గ్రామానికి చెందిన మిట్టపల్లి సత్తమ్మ కు కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గుండె సంబంధిత ఆపరేషన్ కు బి నెగెటివ్ రక్తం అవసరం అని వైద్యులు తెలపగా సేవా భారతి సభ్యుడు బి నెగిటివ్ సంబంధించిన చెట్టిపెల్లి ఓం ప్రకాష్ కోరుట్ల ఇస్కాన్ గుట్ట కు చెందిన వ్యక్తి ఆపదలో ఆదుకొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ఓం ప్రకాష్ ఆంజనేయస్వామి మాలలో ఉండి రక్తదానం చేసి నిండు ప్రాణాన్ని కాపాడినందుకు సత్తమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## డిగ్రీ కళాశాలలో జ్యూట్ బాగ్స్ పై వన్ డే వర్క్ షాప్



**ఏటూరు నాగారం, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు మంగళవారం వన్ డే వర్కుషాప్ ఆన్ మేకింగ్ ఎకో ఫ్రెండ్లీ జ్యూట్ బాగ్స్ ను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్,బి.రేణుక అధ్యక్షత వహించగా జి.తౌడు నాయుడు జ్యూట్ ట్రైనర్, సాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ హాజరు కావడం జరిగింది.ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు స్వయం ఉపాధి రంగాల్లో నైపుణ్యం కలిగి ఉండాలని అన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన జ్యూట్ బ్యాగ్ ట్రైనర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు స్వయం ఉపాధి నైపుణ్యం కలిగి ఉండాలని సూచించారు. అంతేకాకుండా రాబోవు రోజుల్లో ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని జూట్ తో తయారు చేసినటువంటి వస్తు వినియోగం పెంచాలని అన్నారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈడీసీ మెంబర్స్ సి హెచ్.వెంకటయ్య, రమేష్, రాజశేఖర్,అధ్యాపక బృందం, డా.డి.నవీన్,పి. జ్యోతి, కనీస్ ఫాతిమా సంపత్, మున్ని, జీవవేణి, సుమలత, భావన, అభిలాష్, భాస్కర్ విజయలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.


## పదవీ విరమణ ఉపాధ్యాయులను అభినందించిన ఎమ్మెల్సీ



**చేర్యాల, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** చేర్యాల మండల కేంద్రంలో ఉద్యోగ విరమణ వీడ్కోలు అభినందన సభ కార్యక్రమాన్ని కళ్యాణి గార్డెన్స్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ సభలో కోటగిరి ఎల్లమ్మ, నారాయణ గౌడ్.గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీరన్నపేట పాఠశాలలో పదవి విరమణ అభినందనీయం అన్నారు. 35 సంవత్సరాలుగా పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని. చేపట్టి ఉపాధ్యాయుల నుండి విడిపోవడం బాధాకరమైన విషయం అని ఉద్యోగాలలో పవిత్రమైన ఉద్యోగం ఉపాధ్యాయ వృత్తి ధర్మం. ఎంతోమంది భవిష్యత్తు కార్యాచరణ ముందుకు తీసుకెళ్లేది విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయ వృత్తి ఉన్నత చదువులు చదివించి పై స్థాయి తీసుకెళ్లేదే ఉపాధ్యాయ వృత్తి అని పింగిలి శ్రీ పాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు మొగిలి పద్మ స్కూల్ అసిస్టెంట్ వీరన్నపేట ముఖ్య పింగిలి శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీ. అప్పల సుధాకర్ ఎం ఎస్ జి ఎన్ సర్జన్ దమ్మన్నపేట విశిష్ట అతిథులు సత్యనారాయణ రెడ్డి ఆర్జేడి పాఠశాల విద్యా వరంగల్ ఈ శ్రీనివాస్ రెడ్డి డీఈవో లక్ష్మణ్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు ఆర్.కిష్టయ్య ఎంఈఓ చేర్యాల.వీరన్నపేట ఉపాధ్యాయ బృందం హెచ్ ఎం కె ఎల్లమ్మ పద్మ స్కూల్ అసిస్టెంట్ ప్రసాద్ స్కూల్ అసిస్టెంట్ మల్లేశం స్కూల్ అసిస్టెంట్,మల్లేశం స్కూల్ అసిస్టెంట్ కొండల్ రెడ్డి శ్రీనివాస్ షాహిన్ బేగం హిందీ పండిట్,స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, బంధుమిత్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో చిన్నారులు అప్రమత్తం

### శిశు వైద్య నిపుణులు డాక్టర్ చంద్రారెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** ఎండలు అధికంగా ఉన్నాయి కావున చిన్నారుల ఆరోగ్యం విషయంలో చిన్నారుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ చంద్రారెడ్డి సూచించారు. వేసవికాలం కొనసాగుతుంది కావున ఎండలు అధికంగా ఉండడంతో పెద్దవారి కంటే చిన్నారులకే వడదెబ్బ తగిలే అవకాశాలు అధికంగా ఉంటాయని స్పష్టం చేశారు. నగరంలోని నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్దిఖా ఆధ్వర్యంలో చిన్నారుల వైద్య విభాగంలో అనారోగ్య సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి సందర్శించిన చిన్నారులకు తనతోపాటు చిన్నారుల వైద్య నిపుణులు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. దీంతోపాటు ఆరోగ్య జాగ్రత్తల పట్ల చిన్నారుల తల్లిదండ్రులకు వివరించి అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఎండాకాలం సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రస్తుతం ఎండలతో అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరుగుతుందన్నారు. ఎండలో చిన్నారులు ఆటలు ఆడకుండా జాగ్రత్త వహించాలని స్పష్టంగా వివరించారు. ఎండల తీవ్రత వలన శరీరంలో నీటి శాతం తగ్గి డిహైడ్రేషన్ కు గురయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని వివరించారు. శరీరంలో ఉష్ణోగ్రత మోతాదుకు మించి పెరిగితే ఫిట్స్ వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. అదేవిధంగా డిహైడ్రేషన్ కు గురి అయితే శరీరంలోని లవణాలు తగ్గుతాయని వెల్లడించారు. వడదెబ్బ లక్షణాలు తెలిపారు. వడదెబ్బ వల్ల వాంతులు, విరేచనాలు, అలసట, నీరసం, తలనొప్పి, కళ్ళు తిరగడం, తదితర లక్షణాలు తెలిపారు. ఆరోగ్య జాగ్రత్తలు ఉదయం సాయంత్రం మాత్రమే బయటికి వెళ్లాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మధ్యాహ్నం సమయంలో ఇతర ప్రాంతాలకు ప్రయాణించవలసి వస్తే కాటన్ దుస్తులు ధరించే విధంగా చూడాలన్నారు. తలటోపి తప్పనిసరి అని సూచించారు. మంచినీరు అధిక మోతాదులో త్రాగించాలని వెల్లడించారు. కొబ్బరినీరు లభిస్తే త్రాగించడం శ్రేయస్కరం అన్నారు. అవసరాన్ని బట్టి ప్రభుత్వ ఆసుపత్రులలో లభించే ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు త్రాగించడం విస్మరించకూడదని గుర్తు చేశారు. పైన సూచించిన వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత డాక్టర్లను సంప్రదించి, వైద్య సేవలు పొంది చిన్నారులు అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అకాల వర్షానికి నేల మట్టమైన మొక్కజొన్న పంట

- పంట నష్టం జరిగిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్



**ములుగు, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** జిల్లాలో కురిసిన అకాలవర్షం ఈదురు గాలుల వల్ల మల్లంపల్లి మండలంలోని భూపాల్ నగర్, ముద్దునూరు తండా, శ్రీనగర్ గ్రామాలలో సుమారు 50 ఎకరాలలో మొక్కజొన్న చేనులు నేలమట్టమై పంట నష్టం జరిగినది. కాగా మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో మంగళవారం మొక్కజొన్న పంటలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా పంటలను పరిశీలించారు. అనంతరం చైర్మన్ రవి చందర్ మాట్లాడుతూ పంట నష్ట పోయిన ప్రతి ఎకరాకు మంత్రి సీతక్క ద్వారా వ్యవసాయ అధికారులు పంట పొలాలు సందర్శించి రైతులకు పంట నష్టం అందేలా చేస్తారని, రైతులు సంక్షేమం గురించి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులు అధైర్య పడవద్దు అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నూనెటి శ్యామ్, ములుగు మండల కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, పట్టణ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అభినయ్ చారి, జిల్లా నాయకులు లక్కీ,ఆయా గ్రామ కమిటీల అధ్యక్షులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులపై ధ్వజమెత్తిన మాజీ మున్సిపల్ చైర్మన్ బొంది



**తూప్రాన్, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ బి ఆర్ ఎస్.నాయకుల అక్రమ అరెస్టులపై మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ ధ్వజమెత్తారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన పన్నుల విషయంలో తూప్రాన్ డిఎస్పీ పర్మీషన్ తీసుకొని పన్నులను తగ్గించాలని గతంలో ర్యాలీ నిర్వహిస్తే కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుల చొరవతో 19 మందిపై అక్రమ కేసులు నమోదు చేయడం జరిగింది. అయితే మంగళవారం తూప్రాన్ ఎస్.ఐ. బిఆర్ఎస్ నాయకులైన మమ్ములను పోలీస్ స్టేషన్ కు పిలిచి అక్రమంగా అరెస్టు చేసి నోటీసులు ఇచ్చారు. దీనిపై స్పందిస్తూ ప్రజలు అక్రమ అరెస్టులను గమనిస్తున్నారని ప్రజల పక్షాన నిలబడి పోరాడితే అరెస్టు చేయడం వారి చేతకాని తనానికి నిదర్శనమన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో ప్రజలే ఓటు ద్వారా బుద్ధి చెబుతారని తెలంగాణ ప్రజలు కెసిఆర్ వైపు చూస్తున్నారని, బి ఆర్ ఎస్ అధికారంలోకి వస్తుందని అప్పుడు ఖచ్చితంగా రేవేంజ్ తీసుకోవడం జరుగు తుందన్నారు, ఇందులో బిఆర్ఎస్ నాయకులు మల్లేష్, వెంకట్ గౌడ్, సత్తార్, ప్రవీణ్, శివాజోషి, అంజి, సత్యాలింగం కార్యకర్తలు ఉన్నారు.

## ఆరోగ్య నియమావళి పై అవగాహన కల్పించాలి

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ



**వికారాబాద్, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ వెల్లడించారు. జిల్లా పరిధిలోని మోమిన్ పేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మండల వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ సుజల ఆధ్వర్యంలో ఆషాడే ను పురస్కరించుకుని ఆరోగ్య కార్యకర్తలతో, ఆశా కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వైద్య సిబ్బంది పర్యటించి ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని సూచించారు. ఎండల బారిన ప్రజలు పడకుండా తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను అవగాహన కల్పించాలన్నారు. మాతా శిశు సంరక్షణ విషయంలో గర్భిణీ స్త్రీలకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ సుజలతో ఆసుపత్రి వైద్య సేవలను అనుసరించి అడిగి తెలుసుకున్నారు. మండల వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ సుజలా మాట్లాడుతూ మార్చి నెలలో ఆస్పత్రిలో ఐదు సుఖ ప్రసవాలు చేయడం జరిగిందని తెలిపారు. దీంతో వారు సంతృప్తి వ్యక్తం చేసి ఇంకా ప్రసవాలు పెంచడానికి కృషి చేయాలన్నారు. అనంతరం డాక్టర్ సుజలా మాట్లాడుతూ ఆసుపత్రి పరిధిలో 53 వేల జనాభా ఉన్నారని తెలిపారు. ప్రతిరోజు ఓపి వైద్య విభాగానికి 120 మంది వరకు ప్రజలు సందర్శిస్తారని పేర్కొన్నారు. అందరికీ వైద్య సేవలు అందించి మాత్రలు ఔషధాలు పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా ఆరోగ్యం విషయంలో అవగాహన సైతం కల్పించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్, డి పి హెచ్ ఎన్ ఓ చండీశ్వరి, సిహెచ్ఓ శివరాజ్, ఎంపీహెచ్ఈఓ విజేందర్, పీహెచ్ఎన్ దీన్ దయావతి, సూపర్వైజర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలేరులో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

### ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎజాస్



**ఆలేరు, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎజాస్ ఆరో వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగడి ఆంజనేయులు మాజీ సర్పంచ కూళ్ల నరసింహులు వట్టిపల్లి సిద్ధి మల్లయ్య వట్టిపల్లి సిద్దిరాజు కూళ్ళు బిక్షపతి కుళ్ళ సత్తయ్య, కూళ్లసిద్దులు వట్టిపల్లి వెంకటేష్ వట్టిపల్లి లక్ష్మణ్ కూళ్ళ జహంగీర్, ఖమ్మం పల్లి శ్రీరాములు పల్లె బర్మమల్లయ్య కాసుల భాస్కర్ తూర్పటి అబ్బయ్య మోతే సారయ్య వార్డు ఉపాధ్యక్షులు ఖమ్మం పల్లి శివకుమార్ వార్డు యూత్ అధ్యక్షులు పరిష నరేష్ గజరాజు ప్రకాష్ పుప్పాల రాజేష్ వట్టిపల్లి వినయ్, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడు ఊత పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వర విగ్రహ ప్రతిష్టకు స్థలం కేటాయించండి

### బషీరాబాద్ తహసీల్దార్ ను కోరిన వీరశైవ సంఘం సభ్యులు



**తాండూరు, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదిక పక్కకు ఉన్న ఖాళీ స్థలంలో బసవేశ్వర విగ్రహ ప్రతిష్టాపనకు కొంత స్థలం కేటాయించాలని వీరశైవ సంఘం సభ్యులు బషీరాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని మండల తహసీల్దార్ వై.వెంకటేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నాగేంద్రయ్య, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి

### చెట్ల పొదలకే పరిమితమైన పిల్లర్లు



**ధర్మపురి, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలోని అంగన్వాడి 1 కేంద్రంను 20 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నా సొంత భవనము లేదు. అంగన్వాడీ కేంద్రం నిర్మాణం కొరకు2018 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అప్పటి కాంట్రాక్టర్ పిల్లర్ల దశ వరకు మాత్రమే నిర్మాణం చేసి వదిలిపెట్టారు. అధికారులు అప్పటినుండి అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. అంగన్వాడి కేంద్రం పిల్లర్లు చెట్ల పొదలకే పరిమితమయ్యాయి. అంగన్వాడి కేంద్రం టీచర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేరువేరు చోట్ల కిరాయికి ఉంటూ కేంద్రాన్ని నడిపిస్తున్నమని, అలా కేంద్రాన్ని నడిపిస్తుండడంతో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు ఇబ్బందులకు గురవుతున్నారు. ముడి సరుకులు పంపిణీ చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అంగన్వాడి కేంద్రం టీచర్ వరలక్ష్మి తెలిపారు. ప్రభుత్వ విప్,ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకోని అంగన్వాడి భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. అధికారులు స్పందించి అంగన్వాడి కేంద్రం భవనాన్ని పూర్తిగా నిర్మించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## హనుమత్ వాహనంపై స్వామివారి ఊరేగింపు



**ఉప్పల్, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** ఉప్పల్లోనే శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానంలో శ్రీ సీతారామ కళ్యాణ రథోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు మంగళవారం రామచంద్ర స్వామి వారు అత్యంత వైభవంగా హనుమత్ వాహనంపై ఊరేగించారు. ఉప్పల్ పుర వీధుల్లో స్వామి వారు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమం ఆలయ వ్యవస్థాపక అనువంశిక ధర్మకర్తల ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పెద్ద ఎత్తున మంది భక్తులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలి అని ఆయన అన్నారు. 27 న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఉప్పల్ వ్యాప్తంగా గులాబీ జెండా ఎగరేయాలి అని ఆయన కోరారు. హైడ్రా పేరుతొ పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండు, భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పోసుకున్నాడు. మూగ జీవాలు రేవంత్ రెడ్డిని క్షమించవని ఆయన అన్నారు. రుణమాఫీ చేస్తా అని సగం రుణమాఫీ చేసి చేతులు ఎత్తేసిండు అని ఆయన తెలిపారు. వానకాలం రైతుబంధు ఎగొట్టిన డబ్బులు 13 వేల కోట్లు. రుణమాఫీ చేసింది 14 వేల కోట్లు అంటే రైతుబంధు ఎగొట్టి రుణ మాఫీ సగం చేసిండని ఆయన అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున రావాలని ఆయన పిలుపునిచ్చారు.



వనస్థలిపురం జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షులు వి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలను శంకర్ రెడ్డి.
*-బాలాపూర్, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):*

# ఆంజనేయ స్వామి ఆలయంలో కాంగ్రెస్ నేతల పూజలు



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జగదీశ్వర్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్ మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ ప్రసన్నాంజనేయ దేవాలయంలో అభిషేకం, సింధూర అలంకరణ కార్యక్రమంలో పాల్గొని నియోజకవర్గం నాయకులతో కలిసి పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్, మియాపూర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్, వీరేందర్ గౌడ్, ఓం ప్రకాష్ గౌడ్, కృష్ణ గౌడ్, బాలకృష్ణ, రాంచందర్, శ్రీనివాస్ ముధిరాజ్, మహేందర్, నరేందర్, విజయ్, కుమార్, ప్రవీణ్ గౌడ్, భాస్కర్ గౌడ్, రాంబాబు, యలమంచి ఉదయ్ కిరణ్, బృందం సభ్యులు వినోద్, వంశీ, సింహాచలం, బాలు, పవన్, నా అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ కాలనీలో డ్రైనేజీ పనులు చేపట్టండి

### ముస్సిపల్ కమిషనర్ వెంకట్రావుకు వినతి పత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్ కెంచె లక్ష్మీనారాయణ



**మహేశ్వరం, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** జల్పల్లి ముస్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ కాలనీ 18 వ వార్డులో అంతర్గత డ్రైనేజీ అభివృద్ధి పనులు చేపట్టి కాలనీలో నెలకొన్న మురుగు సమస్యను పరిష్కరించాలని 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కెంచె లక్ష్మీనారాయణ అన్నారు. ఈ మేరకు కమిషనర్ వెంకట్రావు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ శ్రీరామ కాలనీ పరిధి బృందావన కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. కమిషనర్ చొరవ తీసుకొని నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.

# సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయండి



### మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక వైసీపీ కార్యాలయంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. వైసిపి నూతన కార్యవర్గ సభ్యులను బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి కలిసి వారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించామని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. గత ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం లేదని, వైసీపీ నాయకులు కార్యకర్తలపై పూట కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నదని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పేరం నందకిషోర్ రెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి, కోటపాడు ఈశ్వర్ రెడ్డి, పేరం రామశంకర్ రెడ్డి, బెలుము మహేశ్వర్ రెడ్డి, బెలుము దస్తగిరి, పలుకూరు భాష, ఎర్రగుడి వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ కంబగిరి స్వామి, పేరం సత్యనారాయణరెడ్డి, పెద్ద వెంతుర్ల వెంకటేశ్వర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, కలవటాల తిమ్మారెడ్డి, గోపాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నాని, శివశంకర్, వెంకట్రాంరెడ్డి, డాక్టర్ దస్తగిరి, చంద్రమోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, గురెడ్డి,ఇంకా తదితర నాయకుడు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గొర్రెల కాపరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- గత నెలలో కుక్కల దాడిలో మృతి చెందిన 23 మేకలు
- గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి రాజు




**వలిగొండ, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం టేకుల సోమారం గ్రామానికి చెందిన యువరైతు పాక రామచంద్రు కుటుంబానికి ఐదు లక్షలు రూపాయలు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం గొర్రెల మేకల పెంపకందారుల సంఘం వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో తహాశీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో టేకుల సోమారం గ్రామానికి చెందిన పాక రామచంద్రు గొర్రెల మందపై వీధికుక్కలు దాడి చేసి 23 గొర్రెలు చంపివేశాయి.మరి కొన్ని గొర్రెలకు తీవ్ర గాయలైనవి.రెండున్నర లక్షల రూపాయల ఆర్థిక నష్టం జరిగింది.ఏప్రిల్ 3 గురువారం సాయంత్రం అకాల వర్షంతో పాటు పిడుగుపాటు వల్ల లక్ష రూపాయలు విలువ గల పాడిగేదె చనిపోయింది.20 రోజుల వ్యవధిలోనే రెండు సంఘటనలు జరగడంతో బాధిత కుటుంబం మానసికంగా ఆర్థికంగా చితికి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాక రామచంద్రు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఆర్థికంగా చేయూత సహకారం అందించి ఆదుకోవాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చనిపోయిన జీవాలను గ్రామ పంచాయతీ, పశుసంవర్ధకశాఖ అధికారులు రికార్డుల్లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ తనకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించి చనిపోయిన ఒక్కొక్క గొర్రెకు పదివేల రూపాయల నష్టపరిహారం ఇచ్చి గొర్రెల కాపరులను ఆదుకోవాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గొర్రెల షెడ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.స్థానిక సంస్థల ప్రత్యేక అధికారులు వీధి కుక్కల నియంత్రణ చర్యలు వెంటనే చేపట్టి జీవాలు,పశువులను కాపాడుటకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర గొర్రెల బీమా పథకాన్ని అమలు చేసేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపరులకు పది లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండె శ్రీశైలం,మండల గౌరవ అధ్యక్షుడు చేగూరి నర్సింహ,మాజీ సర్పంచ్ సల్ల అయిలయ్య,మండల కమిటీ సభ్యులు దయ్యాల సత్తయ్య,మంటిపెల్లి వీరయ్య,దోమల సత్తయ్య,ఎరగోని జంగయ్య పాల్గొన్నారు.

# పిఎంసి పరిధిలో వీధికుక్కలపై తక్షణ చర్యలు

### పిఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి




**మేడిపల్లి, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇటీవల వీధికుక్కల స్వైర విహారం వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా స్కూల్‌కి వెళ్తున్న చిన్నారులు, వృద్ధులు, మహిళలు వీధికుక్కల దాడుల భయం కారణంగా తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వరరావుకు ఫిర్యాదు చేసిన మరుసటి రోజే వారు తక్షణ చర్యలు తీసుకుని డాగ్ క్యాచర్ బృందాన్ని రంగంలోకి దింపడం గమనార్హం. ఈ వేగవంతమైన స్పందన పాలనా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతుంది. సమస్యలపై శీఘ్ర చర్య తీసుకోవడం ద్వారా ప్రజలను కాపాడినట్లవుతుంది. అయితే ఈ చర్యలు కేవలం ఒక్క డివిజన్ వరకు మాత్రమే పరిమితం కాకుండా, కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలోని కాలనీలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వీధికుక్కల సమస్యను పూర్తిగా అదుపులోకి తేవాలని, ఇలాంటి సమస్య కార్పొరేషన్ లో ఎక్కడ ఉన్న మున్సిపల్ ఆఫీస్ లో ఫిర్యాదు చేయాలని పిఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అన్నారు. ఈ సమస్య పై వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ కు మున్సిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

# జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమం ఘన విజయం




### రాజ్యాంగం విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ వినూత్న కార్యక్రమం

**మేడిపల్లి, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయిప్రియ కాలనీలోని తుంగతుర్తి రవి కార్యాలయంలో బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, డా.బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుని భారత రాజ్యాంగ పరిరక్షణ పట్ల ప్రతి పౌరుడి యొక్క బాధ్యతను గుర్తుచేశారు. భారత దేశ నిర్మాణంలో వారి పాత్రను కొనియాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, మానవహక్కులపై మాట్లాడారు. పీర్జాదిగూడ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి మాట్లాడుతూ భారత రాజ్యాంగం మన హక్కులను కాపాడే శక్తివంతమైన ఆయుధమన్నారు. అందరం దీన్ని గౌరవిస్తూ ప్రజల్లో సామాజిక స్పృహ పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం గాంధీజీ అహింసా సిద్ధాంతాన్ని, అంబేద్కర్ సామాజిక న్యాయ దృక్పథాన్ని రాజ్యాంగంలోని విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఒక వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేషన్ 1వ డివిజన్ ఇంచార్జి ఎండి మజార్, 2వ డివిజన్ ఇంచార్జ్, పిఎంసి మహిళా అధ్యక్షురాలు శ్రీలత నాయక్, 3వ డివిజన్ ఇంచార్జి సుదర్శన్ రెడ్డి, 4వ డివిజన్ ఇంచార్జ్ యసారం నగేష్, 5వ డివిజన్ ఇంచార్జ్ ముదిగొండ రమేష్, 6వ డివిజన్ ఇంచార్జ్ వంగూరి పరమేష్, 7వ డివిజన్ ఇంచార్జి మోహన్, 9వ డివిజన్ ఇంచార్జ్ జంగా చారి, 10వ డివిజన్ ఇంచార్జ్ కవిడె కుమార్, 11 వ డివిజన్ ఇంచార్జ్ రంజిత్ కుమార్ రెడ్డి, 15 వ డివిజన్ ఏ బ్లాక్ ఇంచార్జ్ నాగరాజు,19వ డివిజన్ ఇంచార్జ్ సోమయ్య, 21 వ డివిజన్ ఇంచార్జ్ బండిరాళ్ల భాస్కర్, 23వ డివిజన్ ఇంచార్జ్ పవన్, వెంకటేష్ గౌడ్, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.




హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ సాధన కోసం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టిన దీక్షలో అంబర్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కవితను కలిసి దీక్షకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, లింగా రావు, రామారావు యాదవ్, ఆకుల మల్లేష్, భవాని, బొట్టు మహేష్ గౌడ్, నరేంద్ర ముదిరాజ్, సాయి తదితరులు పాల్గొన్నారు.
*-అంబర్ పేట్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):*

# దుర్గా నగర్ లో పర్యటించిన కార్పొరేటర్



**అంబర్ పేట్, ఏప్రిల్ 7 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ డివిజన్ లోని దుర్గానగర్ లో డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలోని నల్లాలలో లో ప్రెషర్ తో నీటి సరఫరా జరుగుతుందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కార్పొరేటర్ ప్రేమ్ నగర్ లో పర్యటించి కచ్చా మోరీ నాలాలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని సంబంధిత సిబ్బందిచే తొలగించే దిశగా చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ శ్రీగంద్ ,వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంతోష్ చారి, లక్ష్మి,బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**ముస్తాబాద్, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్ లో మండలంలోని వివిధ గ్రామాల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మండల రెవెన్యూ అధికారి సురేష్ అధ్యక్షతన లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు 141 కి గాను కోటి 41 లక్షఅనగా 1,41,16356/- రూపాయలు 141 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి చెక్కులను అందించడం జరిగిందని ఎమ్మార్వో తెలిపారు. చెక్కులు రానివారు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని విడతలవారీగా అందరికీ వస్తాయని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సయ్య ఎమ్మార్వో గణేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ళ బాల్రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు ఏఎంసి వైస్ చైర్మన్ రామ్ రెడ్డి మాజీ ఎంపీటీసీ స్వేచ్ఛ రాజు,రాజిరెడ్డి,కిషన్ రావు మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ గ్రామాల అధ్యక్షులు మండల జిల్లా నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా వనిత నియామకం



**ముస్తాబాద్, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** మోహినికుంట గ్రామానికి చెందిన పోచమల్ల వనితను కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలిగా జిల్లా కాంగ్రెస్ మహిళ కమిటీ నియమించినట్లు మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల అధ్యక్షురాలుగా నియమించినందుకు జిల్లా కమిటీ మండల కమిటీలకు ధన్యవాదాలు తెలుపుతూ మహిళలు విద్యా,వ్యాపార రాజకీయంగా రంగాలలో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తానని వనిత తెలిపారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి

### గోకవరం మండల పాస్టర్స్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ

**గోకవరం, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** అనుమానాస్పద రీతిలో మృతి చెందిన దైవజనులు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని సంఘీభావంగా గోకవరం మండల పాస్టర్స్ అందరూ ఐక్యంగా గోకవరం టౌన్ నందు పెద్ద ఎత్తున శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి వివిధ చర్చిలకు చెందిన పాస్టర్ లు సుమారు వెయ్యిమంది క్రైస్తవ సోదర సోదరీమణులు యువకులు పాల్గొన్నారు. స్థానిక పరిశుద్ధ యోహాను లూథరన్ చర్చి నుండి ప్రారంభమై గోకవరం మెయిన్ రోడ్డు మీదుగా పంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకుని అక్కడనుండి తహసిల్దార్ కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో ప్రదర్శించిన ప్లకార్డులు దేశ సమగ్రతను కాపాడే విధంగా వివాదాలకు తావు లేకుండా అత్యంత సామరస్య పూర్వకంగా ఉన్నాయని పలువురు ప్రశంసించారు. ర్యాలీకి అడుగడుగునా కుల మతాలకు అతీతంగా గ్రామ ప్రజలు పెద్దయెత్తున మద్దతు తెలుపుతూ ర్యాలీలో కొనసాగారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అనుమానాస్పద రీతిలో మృతి చెందిన దైవజనులు పాస్టర్ ప్రవీణ్ పగడాల చాలా నిరాడంబరుడు అని, బైబిల్ లో ఉన్నది ఉన్నట్టుగా బోధించేవాడని వందలాది డిబేట్లలో పాల్గొని తన వివరణాత్మక సంభాషణలతో ప్రత్యర్థుల మెప్పు సైతం పొందే వారని




కొనియాడారు. అంతేకాకుండా ప్రవీణ్ పగడాల అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అనాధలను దత్తత తీసుకొని వారి పోషణ ,చదువు , భవిష్యత్ బాధ్యతలను కూడా చూసుకున్న మహోన్నత వ్యక్తని అలాంటి వ్యక్తి ఇలా అనుమానాస్పద రీతిలో మరణించడం యావత్ క్రైస్తవ సమాజంతో పాటు సామాజిక బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరి మనసులను కలచివేసిందని మాట్లాడారు. ఆయన మరణం అనంతరం వ్యాపిస్తున్న వదంతులు మా మనోభావాలను మరింత కించపరిచే విధంగా ఉన్నాయని మాట్లాడుతూ పోలీసు వారు దర్యాప్తును వేగవంతం చేసి నిజానిజాలు నిగ్గు తేల్చాలని కోరారు. పాస్టర్ ప్రవీణ్ పగడాలను చంపుతామని ఆయన పైన భౌతిక దాడులకు దిగుతామని హెచ్చరిస్తూ యూట్యూబ్ తదితర ప్రసార మాధ్యమాల్లో బెదిరించిన సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఇకపై ఎలాంటి అవాంఛనీయ ఘటనలు క్రైస్తవ సమాజంపై జరగకుండా పోలీసు వారు అప్రమత్తంగా ఉండాలని కోరారు. క్రైస్తవులు శాంతి కాముకులని,దేశంలో విద్యా,వైద్య రంగాల్లో చారిటీ ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు, స్థితిగతులను మార్చారని అలాంటి క్రైస్తవ సమాజం నేడు అనేక మార్గాలలో అనేక మంది ద్వారా అన్యాయానికి హింసకు గురి అవుతుందని కొంతమంది మత ఛాందస వాదుల వల్ల రానున్న రోజుల్లో క్రైస్తవ సమాజం పెనుముప్పును ఎదుర్కోబోతుందని అలాంటి వాటికి ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతి హేతువుగా కనిపిస్తుందని మాట్లాడారు. ఇకనైనా క్రైస్తవ సమాజంపై చిన్న చూపు చూడకుండా భారతదేశం లౌకిక స్వభావాన్ని అర్థం చేసుకొని పరమత సహనం పాటించాలని వక్తలు కోరారు. క్రైస్తవ సమాజం పై దాడులకు పాల్పడే వారిని ఇకపై ఉపేక్షించభోమని చట్టపరంగా తగు చర్యలు తీసుకునే విధంగా మేమంతా పనిచేస్తామని మాట్లాడారు.కార్యక్రమంలో గోకవరం టౌన్, తంటికొండ,గాదెలపాలెం, ఇటికాయలపల్లి, గోపాలపురం, రంప ఎర్రంపాలెం, వీరలంకపల్లి, గుమ్మలదొడ్డి, అచ్చుతాపురం, కొత్తపల్లి, కామరాజుపేట, కృష్ణునిపాలెం,మల్లవరం గ్రామాలలోని పలు చర్చ్ పాస్టర్లు, విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని గోకవరం తాసిల్దార్ కార్యాలయం రెవెన్యూ ఇన్స్పెక్టర్ కు మెమోరాండం అందజేశారు.

## కూచిపూడి కళా పీఠానికి ప్రవాస భారతీయురాలి సాయం



**కూచిపూడి, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళా పీఠం కూచిపూడికి ప్రవాస భారతీయురాలు నాట్యాచారిణి తురగా గీతా అపర్ణ గత నెలలోశ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళా పీఠాన్ని సందర్శించి విద్యార్థులకు అవసరమైన పరికరాలను అందజేశారు. ఈ సేవా కార్యక్రమానికి ఆంధ్ర ప్రాంతం ప్రాంగణాల స్పెషలాఫీసర్ ఆచార్య వి. నిరీక్షణ బాబు, కళాపీఠం ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరావు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చింతా రవి బాలకృష్ణ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు టీచింగ్ అసిస్టెంట్ వేదాంతం వెంకట దుర్గా భవాని పసుమర్తి హరినాథ్ శాస్త్రి లైబ్రేరియన్ వై వి పణి కుమార్ కళా పీఠంవిద్యార్థిని విద్యార్థులుసిబ్బంది ధన్యవాదాలు తెలియజేశారు.

## డిప్యూటీ మేయర్ గా పూలపల్లి సేవలు ప్రశంసనీయం

### బీజేఎంసీ శాంతి నగర్ వాసుల సన్మానం






**రాజేంద్రనగర్, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీమేయర్ గా మీరు కార్పొరేషన్ ప్రజలకు అందించిన సేవలు అమోఘం అని బీజేఎంసీ శాంతినగర్ కాలనీ వాసులు అభివర్ణించారు. బీజేఎంసీ హైదర్ షాకోట్ శాంతినగర్ ఫేజ్ 1 కాలనీ వాసులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు.బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి,3వ వార్డు మాజీ కార్పొరేటర్ సంతోషి రాజిరెడ్డి, నాయకులు రాజి రెడ్డి,పి.వెంకట్ రెడ్డి, ఇరువురిని శాలువా పూల మాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను బహుకరించారు. బీజేఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పదవిలో ఉన్న లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, తమకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకుంటావాలని కాలనీ వాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజి పనులు ప్రారంభించిన మాజీ మేయర్ అమర్ సింగ్



**మేడిపల్లి, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ నగర పాలక సంస్థ 2వ డివిజన్ లోని ధరణీ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్ పనులను మాజీ మేయర్ అమర్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ అభివృద్ధి పనులు కాలనీ వాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలను అందించడమే లక్ష్యంగా చేపట్టబడింది. ఈ సందర్భంగా మాజీ మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ పూర్తి కావడంతో కాలనీ వాసులకు డ్రైనేజీ సదుపాయం లభించడంతో పాటు రహదారి సౌకర్యాలు మెరుగవుతాయన్నారు. ప్రజలకు మౌలిక వసతులను అందించడమే మా ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కాలనీవాసులు అభివృద్ధి పనులను అభినందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి, బండారి రవీందర్, యాసారం మహేష్, తవిటి ప్రశాంత్, మాజీ కో ఆప్షన్ సభ్యులు, పి ఎం సి కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు శ్రీలత బద్రు నాయక్, కాలనీ వాసులు, మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ మృతి పట్ల జగదీశ్వర్ గౌడ్ దిగ్భ్రాంతి




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న మియపూర్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ (హోంగార్డ్) మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతివ్యక్తం చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్. సోమవారం రాత్రి మియపూర్ మెట్రో స్టేషన్ 600 పిల్లర్ వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ముగ్గురు పోలీసులపై కూకట్పల్లి నుండి మియపూర్ వైపు వేగంగా దూసుకువచ్చిన లారీ అక్కడే విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ సింహాచలం మృతి చెందడం బాధ కలిగించిందని వారికుటుంబానికివారిపవిత్రఆత్మకుశాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాము అని అన్నారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ వికేందేర్, రాజవర్ధన్ త్వరగా కోలుకోవాలని తెలిపారు.

## ఇస్మాయిల్ పూర్ లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సింలు గౌడ్

**తాండూరు, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** రాజ్యాంగ పరిరక్షణను అనుసరించి ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి ఆదేశానుసారం బషీరాబాద్ మండలం పరిధిలోని ఇస్మాయిల్పూర్ గ్రామం నుండి పాదయాత్రకు శ్రీకారం చుట్టడం జరిగిందని బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలాల్ నర్సింలు గౌడ్ వెల్లడించారు. జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పౌరుల హక్కులు పొందాలంటే రాజ్యాంగం మే మనకు రక్షణగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకును ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల



**గోకవరం, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** రానున్న రోజులలో నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు. గోకవరంలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రక్కన హైస్కూల్ రోడ్డులో జి ఎల్ ఆర్ వాటర్ ట్యాంక్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. గోకవరం గ్రామపంచాయతీ నిధులు 5 లక్షల వ్యయంతో 10 వేల లీటర్ల సామర్థ్యంతో నిర్మించినటువంటి వాటర్ ట్యాంక్ ను ఆయన ప్రారంభించారు. మంచినీటి ట్యాంకు వద్ద కొబ్బరికాయ కొట్టి స్థానిక సర్పంచ్ శ్రావణి కి మొదటగా మంచినీళ్ల బిందెను అందించడం జరిగింది. ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ రానున్న వేసవి నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలో భాగంగా మంచినీటి ట్యాంకును ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతో పాటు, అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఝూర?ండ్ రాష్ట్రంలో గుర్తించినట్లు..

## తెలంగాణలో ఉద్యమకారులను గుర్తించాలి



**వలిగొండ, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో త్యాగాలు చేసిన ఉద్యమకారులను ఝూర?ండ్ రాష్ట్రంలో గుర్తించినట్లుగానే మన రాష్ట్రంలో గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ డిమాండ్ చేశారు ఆయన మంగళవారం టి యు జేఏసీ సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యమకారులను మోసం చేసిందని ఈ ప్రభుత్వం వచ్చి కూడా 16 నెలలు దాటిందని నేటి వరకు ఉద్యమకారుల ఊసే లేదని జూన్ రెండు లోపు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడం ఖాయమని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సంగిశెట్టి జనార్దన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గంధమల్ల శ్రీనివాస్ చౌటుప్పల్ మండల్ ఉపాధ్యక్షులుగా ఈపూరి శేఖర్ ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు పబ్బు. లక్ష్మయ్య, చీమ కండ్ల శ్రీనివాస్, జోగు యాదయ్య, నరసింహ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరు గ్రామంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**ఆలేరు, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** ఆలేరు మండలం మండల కేంద్రంలోని కొల్లూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొల్లూరు గ్రామంలో బస్టాండ్ చౌరస్తా దగ్గర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరించిన కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు కటికే వెంకటేష్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నీ బలోపేతం చేస్తామని సర్పంచి ఎంపీటీసీ జడ్పిటిసిల బరిలో అభ్యర్థులను నిలుస్తామని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టే పథకాలను ప్రజలలో ముందుకు తీసుకెళ్లాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సన్న బియ్యాన్ని కూడా ప్రతి రేషన్ షాపుల దగ్గర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోలు ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రోటోకాల్ పాటించి రేషన్ షాపుల దగ్గర బిజెపి నాయకులను ఆహ్వానించాలని కటిక వెంకటేష్ అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలు కేంద్రం ప్రభుత్వం రాయితీ ఇస్తుంది చిన్న రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం పౌరసరఫరాల ప్రజా పంపిణీ వ్యవస్థలో భారతీయ జనతా పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల వరకు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కటికే వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామ శాఖ బూతు అధ్యక్షులు. కటిక వెంకటేష్ కొంతం వీరాస్వామి కాంద్రాజుశ్రీనివాస్ కట్కూరి మంద నరసింహ మందన్ నరేష్ కొంతం బాల నరసింహ కార్యకర్తలు ప్రజలుజెండా ఆవిష్కరణలలో పాల్గొన్నారు.

## అడ్డగూడూరులో గాలికి నేలకొరిగిన చెట్లు



**అడ్డగూడూరు, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల పరిధిలోని కొండంపేట మంగమ్మ గూడెం గ్రామ రహదారి మధ్యలో సోమవారం రాత్రి విపరీతమైన గాలికి నేలకొరిగిన చెట్టు పట్టించుకున్న నాథుడే లేదు. వాహనదారులకు ప్రమాదానికి పొంచి ఉన్న విరిగిపోయిన చెట్టు రాత్రి వేళలో వాహనదారులు మోత్కూరు అడ్డగూడూరు తిరుమలగిరి నుండి వెల్దేవి వరకూ ప్రయాణం సాగిస్తుంటారు.ఈ చెట్టు ప్రమాదానికి పొంచి ఉందని వాహనదారులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలలో సర్పంచ్లు లేక సంవత్సరం గడుస్తున్నా ఎవరిని అడగాలో తెలవట్లేదని వాహనదారులు అన్నారు. పట్టించుకోని ఆర్ అండ్ బి వ్యవస్థ,కొండంపేట గ్రామ కార్యదర్శి త్వరగా చెట్టును తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. నిత్యం శాలిగౌరారం మండలం నుండి మోత్కూరు తిరుమలగిరి వరకు వాహనదారులు ప్రయాణం సాగిస్తుంటారని అన్నారు.


## డబుల్ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం



**భువనగిరి, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** భువనగిరి పట్టణం సింగన్నగూడెంలోని డబల్ బెడ్రూం ఇండ్లను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఆడిషనల్ కలెక్టర్ వీరా రెడ్డి తో, అధికారులతో పరిశీలించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇండ్లన్ని అసంపూర్తిగా ఉన్నాయన్నారు. డోర్లు, కిటికీలు లేవని అద్దాలు పగిలి ఉన్నాయని అన్నారు. ఇక్కడ 444 ఇండ్లు ఉన్నాయని మంత్రి తో మట్లాడి 2.55కోట్ల రూపాయలు మంజూరు చేయించామని, వాటర్ సప్లై, డ్రైనేజీ, కరెంట్ పనులు పూర్తి చేస్తామని అన్నారు.త్వరలో పనులు పుర్తి చేసి లబ్దిదారులకు అందజేస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేద వాడికి ఒక్క ఇల్లు కూడా ఇయ్యలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి కోసం ఇందిరమ్మ ఇండ్ల పథకం తీసుకోచ్చిందని అన్నారు. అనంతరం అంబేద్కర్ భవన్ ని పరిశీలించారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకుందాం రండి

### యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గోవింద్ శ్వేత



**వరంగల్, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు పన్నుతుందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గోవింద్ శ్వేత ఆరోపించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 29 డివిజన్ లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేపట్టిన జై బాబు జై అంబేద్కర్ జై సమిదాన్ పేరిట యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజ్యాంగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలపై భారాలు మోపుతున్న మోడీ సర్కార్

● పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను ఉపసంహరించు కోవాలి : బాగం

● సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**ఖమ్మం, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** ప్రజలపై భారాలు మోపుతూ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల సేవలో తరిస్తుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. మోడీ పేద, మధ్యతరగతి ప్రజలను విస్మరించి పాలన చేస్తున్నారని ప్రజల జీవన స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక బైపాస్ రోడ్డులో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సిపిఐ కార్యాలయం నుండి ప్రదర్శనగా వచ్చిన కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధరల పెంపుకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ దేశంలో ఆర్థిక అంతరాలు పెరిగి పేదవాడు బతకలేని పరిస్థితికి వచ్చిన స్థితిలో ప్రభుత్వం గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను పెంచడం మూలుగుతున్న నక్కపై తాటిపండు పడ్డ సామెతను గుర్తుకు తెస్తుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వ వైఖరి కారణంగా గడిచిన నాలుగేళ్లలో ప్రజల కొనుగోలు శక్తి సన్నగిల్లిందని 142 కోట్ల జనాభా కలిగిన భారతదేశంలో సంపద మొత్తం ఒక శాతం ప్రజల వద్ద కేంద్రీకృతమైందన్నారు. ప్రభుత్వ గణాంకాలే ప్రజల కొనుగోలు శక్తి సన్నగిల్లిందని చెబుతున్నాయని ఈ సమయంలో నిత్యావసర వస్తువులుగా మారిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను ఎలా పెంచుతారని ప్రశ్నించారు. మోడీకి దేశ ప్రజల కంటే ఆయన మిత్రులైన కార్పొరేట్ల పట్లనే మక్కువ ఎక్కువ అన్నారు. కార్పొరేట్ సంస్థల కోసమే ధరలు పెరుగుతున్నాయని హేమంతరావు ఆరోపించారు. పెరిగిన ధరలను ఉపసంహరించుకోకపోతే ఈ ప్రభుత్వానికి పతనం తప్పదన్నారు. మతం పేరు, దేవుని పేరుతో రాజకీయాలు చేస్తూ దేశ ప్రజలను మోడీ సర్కార్ ఇబ్బందులకు గురి చేస్తుందని ఇందుకు తగిన ఫలితం అనుభవించక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, మిడికంటి వెంకటరెడ్డి, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు తాటి నిర్మల, యానాలి సాంబశివరెడ్డి, ఇటికాల రామకృష్ణ, మద్దోజు శ్రావణ్, సైదా, జ్వాలా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం



**గాజువాక, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 70వ వార్డులో కార్మికుల సమావేశం జరిగింది. ఆప్కాస్ సంస్థలో మార్పులు పై వస్తున్న వార్తలు కార్మికుల్లో ఆందోళన పెంచుతున్నాయని పేర్కొన్నారు. పెండింగ్ జీవోలు, జీతాలు సేఫ్టీ పరికరాలు పనిముట్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## మంగాపురం కాలనీలో రోడ్డు పనులు ప్రారంభం




**అల్వాల్, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీలో రూ.35 లక్షల విలువైన రోడ్ పనులను మంగళవారం కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కొత్త రహదారి మొత్తం 340 మీటర్లు మేర చేపడుతున్నట్లు చెప్పారు. ఈ రహదారిని ఇటీవల కాలువ పని కోసం తవ్వడంతో చాలా ఘోరంగా దెబ్బతిందన్నారు. ఇది అన్ని అంతర్గత ఉప రహదారులకు అనుసంధానంగా ఉన్న ప్రధాన రహదారి కావడంతో, జోనల్ స్థాయిలో నిధులు మంజూరైనాయని, దీంతో వెంటనే ఈ పనులు ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాకేశ్ రావు, లక్ష్మీకాంత్, రెడ్డి బలవంత రెడ్డి ,సభ్యులు హనుమంత్ రావు, యశ్వంత్ రావు, పెంటా రెడ్డి, శేకర్ రావు, గోపాల్ రావు, వెంకటేశ్వర్ రావు, విజయ్ రావు, సిద్ధి రామ్ రెడ్డి, సుదిర్ రెడ్డి, ప్రేమ్ రాజ్, కాంగ్రెస్ నాయకులు నిమ్మా అశోక్ రెడ్డి – ప్రెసిడెంట్, వెంకటేష్, సంపత్ యాదవ్, లడ్డూ రెడ్డి, దేవేందర్, కొండయ్య, గౌస్ భాయ్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వే రోడ్డు పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. నిర్మాణం జరుగుతున్న బిటి రోడ్డు వద్ద పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నుండి కొలనుపాక రోడ్డు వద్ద గత ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిలిచిపోయిన అండర్ పాస్ బ్రిడ్జి పనులను ప్రారంభించి ఈ ప్రజా ప్రభుత్వం పూర్తి చేశామన్నారు. దాంతో పాటు బీటీ రోడ్డు పనులను కూడా ప్రారంభించామని తెలిపారుఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు అందం సంజీవరెడ్డి ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగిడి యాదగిరిపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఏ ఎజాస్ పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ కట్ట కొమ్ముల సాగర్ రెడ్డి మాజీ సర్పంచ్ కూళ్ల నరసింహులు వట్టిపల్లి శ్రీనివాస్ మైనార్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి జైనుద్దీన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోర్నోజు వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దూసరి మురళి గౌడ్, మల్లెల శ్రీకాంత్ కంతి మహేందర్ జూకంటి సంపత్,యూత్ కాంగ్రెస్ నాయకులు అందే అఖిల్ కాసుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కారును ఢీ కొట్టిన లారీ.. డివైడర్ ఎక్కిన కారు



**పెబ్బేరు, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** వేగంగా వెళ్తున్న లారీ కారును ఢీ కొట్టడంతో కారు డివైడర్ ఎక్కిన సంఘటన పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ జాతీయ రహదారిపై జరిగింది. ఎస్ఐ యుగేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం హైదారాబాద్ కు చెందిన జక్కుల శ్రీనివాస్ తన పర్సనల్ పని మీద హైదరాబాద్ నుంచి గద్వాల వైపునకు వెళ్తుండగా కారును పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో జాతీయ రహదారిపై వెనుక నుంచి వేగంగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. దీంతో కారు జాతీయ రహదారిపైన ఉన్న డివైడర్ మధ్యలోకి ఎక్కింది. దీంతో కారు కుడి వైపు భాగం దెబ్బ తిన్నది. కారు నడుపుతున్న వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఇది విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్టు ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపారు.

# రాజ్యాంగం నిర్వీర్యానికి బీజేపీ కుట్ర




## కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్

**మధిర, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య స్థిరత్వానికి పునాది అయితే దీన్ని బీజేపీ నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, మధిర నియోజకవర్గం ఇన్చార్జి శ్రావణ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ లో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ సన్నాహక సమావేశం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి హాజరైన దుర్గాప్రసాద్, శ్రావణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా బీజేపీ పాలన కొనసాగుతుందన్నారు. రాజ్యాంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మోదీ ప్రభుత్వంపై దేశ వ్యాప్తంగా ప్రజలు తిరగబడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ కోసం జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదంతో ముందుకు వెళుతుందని తెలిపారు. దేశంలో గత పదేళ్లుగా రాజ్యాంగ విలువలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని,దీనిపై ప్రజలు ఒకటిగా నిలబడి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, మధిర మండలాధ్యక్షులు సూరంశెట్టి కిశోర్, పట్టణ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్తా, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బలా సౌజన్య, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు తుమటి నవీన్ రెడ్డి,మధిర మండల, పట్టణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ప్రాణం పోతే నాకేంటి అంటున్న కెఎంసి, ఆర్ ఎం ఓ



## బిఎస్పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్

**వరంగల్, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** వరంగల్ కేఎంసి ఆస్పత్రి లో ఆపరేషన్ థియేటర్ లో ఉండే ఆటో గ్లవింగ్ స్టెర్లేషణ్ మిషన్ నెల రోజుల నుండి పనిచేయడం లేదు కేఎంసిలో ఉండే బిన్స్ ఇన్స్టుమెంట్స్ కే ఏం సి నుండి 108 లో ఎంజీఎం హాస్పిటల్ కు తీసుకువచ్చి అందులో ఆపరేషన్ థియేటర్లో స్టెర్లేషణ్ చేసి మళ్లీ కె ఎం సి హాస్పిటల్ కు 108 లో తీసుకెళు తున్నారు. 108 వాహనంలో రోగుల మధ్యలో పెట్టి బీన్స్ ఇన్స్టుమెంట్స్ తీసుకువెళ్తున్నారు. అంటూ గతంలో పత్రికలో వచ్చిన కూడా ఇలాంటివి ఎన్ని వచ్చిన ఏం కాదు అంటూ పంతం వీడని కేఎంసీ ఆర్ఎంవో మళ్లీ 108 వాహనం లోనే పేషెంట్ మధ్యన ఆపరేషన్ థియేటర్ బిల్స్ ఇన్స్టుమెంట్స్ మంగళవారం తీసుకెళ్తుండగా ఫోటో ఆధారంగా ఆర్ఎంఓ కు ఫోన్ చేసి కే ఎం సిలో ఉండే బిల్స్ ఇన్స్టుమెంట్స్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకువెళ్లే రూల్ ఉందా అంటూ ప్రశ్నించిన సమాధానం ఇవ్వని ఆర్ ఎం ఓ. ఇదంతా ఎంజీఎం సూపర్డెంట్ తెలిసి కూడా ఎందుకు చర్య తీసుకుపోవడం విడ్డూరం. కెఎంసి బీన్స్ ఇన్స్టుమెంట్స్ ఎంజీఎం ఆసుపత్రిలో ఆటో గ్లవింగ్ చేసి 108 వాహనం పేషంటు మధ్యలో పెట్టి ఎందుకు తీసుకెళ్లారని ప్రశ్నించగా నాకు సంబంధం లేదు, అంటూ మాట దాటవేస్తూ నాకు ఏం తెలియదు అంతా డిప్యూటీ సూపరింటెండెంట్ ఇన్చార్జి అంటూ జవాబు ఇచ్చారు. పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే అధికారులపై వెంటనే వరంగల్ జిల్లా కలెక్టర్ విచారించి అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని బీఎస్పీ డిమాండ్ చేసింది.

# నిబద్ధత కలిగిన కమ్యూనిస్టును కోల్పోయాం

## శ్రీకాంత్ కు కూనంనేని నివాళి



**ఖమ్మం, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** యర్రా శ్రీకాంత్ మృతితో నిబద్ధత కలిగిన కమ్యూనిస్టును కోల్పోయామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. ప్రజల పక్షాన పనిచేసే వ్యక్తులు అకాల మరణానికి గురైతే పేద, బడుగు, బలహీన వర్గాలకు, కార్మిక వర్గానికి తీరని నష్టమని ఆయన తెలిపారు. ఆదివారం గుండెపోటుతో మృతి చెందిన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మృతదేహాన్ని మంగళవారం కూనంనేని సాంబశివరావు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. యర్రా శ్రీకాంత్ సతీమణి, ఐద్వా నాయకురాలు యర్రా సుకన్యను కూనంనేని ఓదార్చారు. శ్రీకాంత్ కుమారులను,ఇతర కుటుంబ సభ్యులను కూడా ఓదార్చారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ యర్రా శ్రీకాంత్ కుటుంబం కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితమై పని చేసిందన్నారు. అనేక దశాబ్దాలుగా కార్మికుల, పేద ప్రజల సంక్షేమం, హక్కుల కోసం పోరాడారని ఆయన తెలిపారు. శ్రీకాంత్ ఆకస్మిక మృతి వామపక్ష లౌకిక శక్తులకు తీరని నష్టమన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి,తాటి వెంకటేశ్వరరావు,మహిళా సమాఖ్య నాయకురాలు తాటి నిర్మల, ఐజెయు జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, సిపిఐ నగర నాయకులు నూనె శశిధర్,జ్వాలా నర్సింహారావు,ఎన్.శంకర్రావు, రవీంధర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటిని కలిసిన ఎమ్మెల్యే చదలవాడ



**నరసరావుపేట, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా.చదలవాడ అరవింద బాబు విద్యుత్ శాఖ మంత్రి పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను తాడేపల్లిలో వారి క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నరసరావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి, సమస్యలపై చర్చించారు. సమస్యలు తర్వాత పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు వారితో టీడీపీ సీనియర్ నాయకులు పులిమి రామిరెడ్డి పోత్తూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హరివరాసనం సొసైటీ అధ్యక్షులుగా బుర్ర మహేందర్



**రామంతపూర్, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** హైదరాబాద్ హరి వరాసనం సొసైటీ అధ్యక్షులుగా రామంతపూర్ కు చెందిన బుర్ర మహేందర్ ను నియమిస్తూ సొసైటీ రీజనల్ డైరెక్టర్ కెపి.శాంత ఉత్తర్వులు జారీ చేశారు. ఉపాధ్యక్షులుగా ఎం.రాజమ్మ, ప్రధాన కార్యదర్శిగా బి.వెంకట్రావు, సంయుక్త కార్యదర్శిగా ఎస్.రాజ్యలక్ష్మి, కోశాధికారిగా సి.నిషాలను నియమించారు. నూతన సొసైటీ సభ్యులను రామంతపూర్ గోకుల్ నగర్ అయ్యప్ప దేవాలయం పూజారి ఉన్నికృష్ణన్ తిరుమని, మురళీధర్ నాయుడు లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సొసైటీ నూతన అధ్యక్షులుగా నియమితులైన బుర్ర మహేందర్ మాట్లాడుతూ సొసైటీ నియమ నిబంధనలకు లోబడి పని చేస్తూ అవసరమైన కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక



**ధర్మపురి, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్134 వ జయంతి ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ధర్మారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ కులాలకు చెందిన నాయకుల సమక్షంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా కాడే సూర్యనారాయణ,ముఖ్య సలహాదారులుగా పాలకుర్తి రాజేశం గౌడ్,జాడి రాజన్న, అధ్యక్షునిగా దేవి కిషోర్, ఉపాధ్యక్షులుగా ఎండి అశ్ఫు,రాగుల మల్లేశం,ప్రధాన కార్యదర్శిగా కరేటి వేణు,కోశాధికారిగా దేవి వంశీకృష్ణ, గాజుల లక్ష్మణ్,ప్రచార కార్యదర్శిగా బెక్కం సంతోష్,సంయుక్త కార్యదర్శిగా కనగర్తి ప్రసాద్,కార్యదర్శిగా శనిగారపు రవికుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా దేవి జనార్ధన్,బొల్లి స్వామి,పాలకుర్తి రాజేశం గౌడ్, దేవి రాజలింగు,జాడి రాజన్న, సుంచు మల్లేశం ఆధ్వర్యంలో కమిటీని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి అన్ని కుల సంఘాల నాయకులు హాజరయ్యారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

### నివేదిక తయారు చేయాలని కలెక్టర్‌ను ఆదేశించిన మంత్రి సీతక్క



**ములుగు, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** జిల్లాలో కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన రైతుల పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి అందించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ను మంగళవారం మంత్రి సీతక్క ఆదేశించారు. తడిచిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అధికారులు మండలాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేయాలి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో అధికారులతో పర్యటించి రైతులకు అండగా ఉండాలి,నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందిస్తామని మంత్రి సీతక్క తెలియజేశారు.

# ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ షిప్ మేళా

**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** ఈ నెల 15 న ప్రభుత్వ ఐటిఐ రాజమండ్రీ నందు ఐటిఐ పాస్ అయిన అభ్యర్ధులకు, జిల్లా లో గల ప్రముఖ ఇండస్ట్రీల యందు బ్లూ స్టార్, శ్రీసిటీ నందు అప్రెంటిస్ కోసం ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఐ టి ఐ ప్రిన్సిపాల్ ఏల్ ఆర్ ఆర్ కృష్ణన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. ఈ మేళాలో ప్రముఖ సంస్థ ఆంధ్ర పేపర్ లిమిటెడ్ రాజమండ్రి, కడియం యూనిట్ల నందు, హిందూస్తాన్ యూనిలివర్ రాజమండ్రి నందు ఐటీఐ ఫిట్టర్ పాస్ అయిన అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహణ ద్వారా ఎంపిక జరుగును. కావున ఆశక్తి గల అభ్యర్థులు తమ సర్టిఫికెట్ల నకలు, ప్రొఫైల్ రిజిస్టర్ కాపీలతో ప్రభుత్వ ఐటిఐ రాజమండ్రి నందు ఏప్రియల్ 13 లోపుగా అందచేయాలని సంస్థ ప్రధానాధికారి తెలిపారు.

# కోకాపేటలో అక్రమ నిర్మాణాలు నేల మట్టం



**గండిపేట, ఏప్రిల్ 8(నిఘా న్యూస్):** గండిపేట్ మండలం కోకాపేట్ సర్వే నంబర్,100 లో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని కొందరు ఆక్రమించి వ్యాపార, గృహ,నిర్మాణాలు చేపట్టారు.దర్జాగా ఆక్రమించి వ్యాపారం నిర్వహిస్తున్నారు. గండిపేట్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం రెవిన్యూ అధికారులు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని భారీ పోలీసు బందొబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు.ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదన్నారు.చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు.

# బోడుప్పల్‌లో జిమ్ కోచ్ దారుణ హత్య



**మేడిపల్లి, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** జిమ్ కోచ్ పై డంబెల్ తో దాడి చేసిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ ఇంద్రా నగర్‌కు చెందిన ఏర్పుల సాయి కిరణ్ తమ్ముడు ఏర్పుల కిషోర్ (35) బెస్ట్ ఫీట్ జిమ్ కు యజమానిగా అలాగే ట్రైనర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం జిమ్‌లో తన స్నేహితుడు చంటి మరో ముగ్గురు సహచరులతో కలిసి డంబెల్ తో అతికిరాతకంగా దాడి చేశారు. ఈ దాడిలో కిషోర్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. గాయాల తీవ్రత కారణంగా అతన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అతను మంగళవారం మృతి చెందాడు. అన్న ఏర్పుల సాయి కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసికొని దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి తెలిపారు.

# రోహింగ్యాలకు అడ్డాగా జల్ పల్లి మున్సిపాలిటీ

### రోహింగ్యాలను పెంచి పోషిస్తున్న కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు : శ్రీరాములు అందెల

**మహేశ్వరం, ఏప్రిల్ 8(నిఘా న్యూస్):** రోహింగ్యాల వల్ల ఇటు రాష్ట్రానికి అటు దేశానికి ప్రమాదం పొంచి ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ కాలనీలో బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మున్సి పాలిటీ బీజేవైఎం అధ్యక్షులు పెబ్బేటి నాగార్జున ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అందెల శ్రీరాములు యాదవ్ హాజరై పార్టీ శ్రేణులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ఏకాత్మ మానవతావాద సైదాంతిక పునాదులపై బిజెపి పార్టీ ఏర్పడి దేశ నిర్మాణంలో సమర్పిత భావంతో అంకుటిత దీక్షతో కృషి చేస్తుందన్నారు. సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తూ దేశానికి పునర్వైభవం తీసుకొచ్చి దేశాన్ని విశ్వ గురువుగా నిలపడమే లక్ష్యంగా ఏర్పడిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా గుర్తింపు తెచ్చుకుందని మరి అలాంటి పార్టీలో భాగస్వామ్యం అవడం మనమం దరం అదృష్టంగా భావించాలని కొనియాడారు. గత అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు రోహింగ్యాలను పెంచి పోషిస్తున్నాయని వారిని ఓటు బ్యాంకుగా తయారుచేసి ఎన్నికల్లో ఉపయోగించు కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోహింగ్యాల వల్ల ఇటు రాష్ట్రానికి అటు దేశానికి ప్రమాదం పొంచి ఉందని మరి అలాంటి రోహింగ్యాలకు జల్‌పల్లి మున్సిపాలిటీ అడ్డాగా మారిందని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రోహింగ్యాలను గుర్తించి వారికి అందుతున్న ప్రభుత్వ ఫలాలను ,గుర్తింపు కార్డులను రద్దుచేసి తిరిగి వారి సొంత దేశానికి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు వివేకానంద గౌడ్, జిల్లా మాజీ అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు శాంత్ కుమార్, గొరిగే మల్లేష్, బిజెపి ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్, బిజెపి ఉపాధ్యక్షుడు సంతోష్ కుమార్, చించోలి గణేష్, బీజేపీ నాయకులు హరికృష్ణ, రాజేందర్, శివకుమార్, భరత్, శ్రీను, నవీన్, అనిల్, హరి తదితరులు పాల్గొన్నారు.




# మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

- మూడు లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యంతో 240 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



**సిరిసిల్ల, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ మంగళవారం ప్రారంభించారు. యాసంగి (రబీ) పంట కొనుగోలులో భాగంగా మహిళా సంఘాల ద్వారా 191 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. ముస్తాబాద్ మండలంలోని గూడెం, నామాపూర్, పోత్గల్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాల్లో అధికంగా మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పించడం జరిగిందని అన్నారు.యాసంగి సీజన్ లో సిరిసిల్ల జిల్లా పరిధిలో మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యానికి గాను మహిళా సంఘాల ద్వారా 191 కొనుగోలు కేంద్రాలకు చర్యలు తీసుకుంటున్నామని, వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల ద్వారా 42, మెప్మా ద్వారా 6, డిసిఎంఎస్ ద్వారా 1 మొత్తం 240 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. వేసవి కాలం నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. చల్లని త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,నీడ ఉండేలా చూసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్ సంచులు, ప్యాడీ క్లీనర్, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తలారి రాణి, డీఆర్డీఓ శేషాద్రి, పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, పౌర సరఫరాల మేనేజర్ రజిత, తహశీల్దార్ సురేష్,ఎంపీడీఓ బీరయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్ల బాల్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దిల్‌సుఖ్ నగర్ బాంబు బ్లాస్ట్‌లో హైకోర్టు తీర్పుపై హర్షం

### ఘటనలో గాయపడిన బాధితుడు దుర్గ ప్రసాద్





**చింతూరు, ఏప్రిల్ 8(నిఘా న్యూస్):** తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా సంచ లనం రేపిన దిల్‌సుఖ్ నగర్ బాంబు పేలుళ్ల కేసులో మంగళవారం తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించడం ఆ ఐదుగురు నిందితులకు ఉరిశిక్ష విధించడంపై హర్షం వ్యక్తం చేశారు.. ఆ ఘటనలో గాయపడిన బాధితుడు అల్లూరి జిల్లా చింతూరు గ్రామానికి చెందిన పురాలేశెట్టి దుర్గ ప్రసాద్.2013 ఫిబ్రవరి 21న బస్ స్టాండ్, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18మంది మరణించారని, నాలాంటి వారు 131మంది గాయపడ్డా మని ఉగ్రవాదులు సృష్టించిన ఈ మారణహోమం ఇప్పటికీ నన్ను పీడ కలలా వెంటాడు తుందని ఈ ఘటన జరిగిన 12ఏళ్ల తర్వాత ఈ కేసులో ఇవాళ హైకోర్టు కీలక తీర్పును వెలువరించిందని ఉగ్రవాదులైన ఐదుగురు నిందితులకు ఉరిశిక్ష విధించడంపై అనందం వ్యక్తం చేసారు. ఎన్నో ఆశలతో మా జీవితాలు ఉన్నంతంగా ఎదగాలని అనుకుంటున్న తరుణంలో ఘటనలో బాధితులమై జీవితాన్ని కోల్పోయామని మమ్మల్ని ఇప్పటి వరకు ఎ ప్రభుత్వం ఆదుకోలేదని ఇప్పటికైనా ప్రభుత్వాలు గుర్తించి మాకు తగు న్యాయం చేయాలని కోరారు.

# లారీ ఢీకొని ట్రాఫిక్ కానిస్టేబుల్ మృతి

### మియాపూర్‌లో లారీ బీభత్సం, మరో ముగ్గురు కానిస్టేబుళ్లకు తీవ్ర గాయాలు





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** మియాపూర్‌లో లారీ భీభత్సం సృష్టించింది. వేగంగా వచ్చిన లారీ ట్రాఫిక్ పోలీస్ లపైకి దూసుకు వెళ్లిన ఘటనలో విధుల్లో ఉన్న ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ మృతి చెందగా మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి మియాపూర్ ట్రాఫిక్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి మియాపూర్ మెట్రో స్టేషన్ పిల్లర్ నెంబర్ 600 యూ-టర్న్ వద్ద నో ఎంట్రీ డ్యూటీల కోసం రాజ వర్ధన్ పీసీ 4838, వికేందర్ పీసీ 5134, సింహాచలం హెచ్ జీ 1093 విధులు నిర్వహిస్తున్నారు. అయితే రాత్రి పది గంటల సమయంలో సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం మోమిన్ పేటకు చెందిన కె. శ్రీనివాస్ (35) కూకట్పల్లి భరత్ నగర్ నుండి వస్తున్న లారీ ( ఏపీ 15 వై 4069) మియాపూర్ మెట్రో స్టేషన్‌కు చేరుకునే సమయంలో పిల్లర్ నంబర్ 600 వద్ద ఉన్న కూకట్‌పల్లి రోడ్డు నుండి మియాపూర్ మెట్రో స్టేషన్‌కు చేరుకునే సమయంలో డ్రైవర్ వాహనాన్ని వేగంగా, నిర్లక్ష్యంగా నడిపాడు. దీంతో ట్రాఫిక్ గొడుగును ఢీకొట్టడంతో అది ఎగిరి ట్రాఫిక్ విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు సింహాచలం, రాజ వర్ధన్, వికేందర్ పై పడింది. ఈ ఘటనలో సింహాచలం తలకు తీవ్ర గాయం అయింది. మరో కానిస్టేబుల్ రాజ వర్ధన్ కుడి భుజంలో ఫ్రాక్చర్ కాగా, వికేందర్ కు స్వల్ప గాయాలయ్యాయి. వారిని వెంటనే మదినాగూడలోని శ్రీకర ఆసుపత్రికి తరలించారు. తర్వాత మెరుగైన చికిత్స కోసం గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. తలకు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ కానిస్టేబుల్ సింహాచలం మరణించారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# బీజాపూర్‌లో 22మంది మావోయిస్టుల లొంగుబాటు

### ఒక్కొక్కరికి 50 వేల చొప్పున చెక్కులు అందజేసిన పోలీసులు



**చింతూరు, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** చత్తీస్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్, దంతివాడ జిల్లాల్లో ఒకపక్క వరుస ఎన్కౌంటర్‌లతో ను, మరోపక్క, దిక్కుతోచని ఆదివాసి వందలాది మావోయిస్టులు. ప్రభుత్వానికి లొంగి పోయిన మావోయిస్టులకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు చొప్పున బతుకు తెరువు కోసం చెక్కుల పంపిణీ చేస్తున్నారు. బీజాపూర్ జిల్లా పోలీసు అధికారులైన డిఐజి దేవేంద్ర సింగ్ నేగి, ఎస్పీ జీతేంద్రకుమార్ యాదవ్, సిఆర్పిఎఫ్ దళాల కమాండెంట్లు మనీష్ కుమార్ మీనా, సునీల్ కుమార్ రాహి, అమిత్ కుమార్, విక్రమ్ సింగ్, సర్కార్ రాజా రమన్, కుమార్ మనీష్, ఆనంద్ కుమార్, వీరేంద్ర సింగ్, చందంబాబి సింగ్, కోబ్రా దళాల కమాండర్ లు 201, 202, 204, 205, 206, 208, 210 కమాండర్లు అమిత్ కుమార్ చౌదరి, అమిత్ కుమార్, సంతోష్ కుమార్ మల్ల, నరేష్ పవార్, పుష్పంద్ర కుమార్, భూపణ్ సింగ్ బిస్త్, అశోక్ కుమార్‌ల ఎదుట 22మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఇందులో తెలంగాణకు చెందిన స్టేట్ కమిటీ సభ్యులు ఉన్నారు. 26 లక్షల రివార్డు కలిగిన నలుగురు మావోయిస్టులు ఉన్నారు. మిగతా వారంతా ఏరియా కమిటీ సభ్యులు క్యాడరు కలిగిన వారు ఉన్నారు. వీరందరికీ ఒక్కొక్కరికి 50 వేల రూపాయల బ్యాంకు చెక్కులను పంపిణీ చేశారు. లొంగిపోయిన మావోయిస్టులు స్వేచ్ఛగా బతుకువచ్చని పోలీస్ అధికారులు తెలిపారు.

# రాజన్న ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం

- హైదారాబాద్‌లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమీక్ష
- హాజరైన ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్
- జూలై నుండి ఆలయ విస్తరణ పనులు ప్రారంభం



**వేములవాడ, ఏప్రిల్ 8 (నిఘా న్యూస్):** రాజన్న ఆలయ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధ్యక్షతన శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ విస్తరణ పనులపై దేవా దాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఓఎస్డీ సోమరాజు సమక్షములో సమావేశము నిర్వహించి కమిషనర్ శ్రీధర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ హాజరైన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలను చర్చించి పలు నిర్ణయాలను తీసుకున్నట్లు తెలిపారు. వారు మాట్లాడుతూ ఆర్కిటెక్ట్ చే తయారు చేయబడిన ఆలయ విస్తరణ పనులకు సంబంధించిన నమూనాను పరిశీలించి కొన్ని మార్పులు, చేర్పులు రెండు రోజులలోగా చివరి ప్లాన్ తయారు చేయవలసిందిగా ఆర్కిటెక్ట్ ను ఆదేశించారు. ఇట్టి పనులు చేపట్టుటకు ఆర్ అండ్ బి శాఖ దేవాదాయ శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయుటకు నిర్ణయించనైనదని తెలిపారు. ఈ నెల 15 తేదిన కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఆర్ అండ్ బి అధికారులతో పాటు కలిసి వేములవాడ ఆలయ పర్యటన చేయుటకు నిర్ణయించినారు. క్షేత్రస్థాయి పర్యటన చేసిన తదుపరి చివరి ప్లాన్ పైన తగు సూచనల విషయములో మరోసారి శృంగేరీ పీఠం వారి వద్దకు వెళ్ళుటకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నెల 20 తేది లోపు పీఠాధిపతి సూచనలు తీసుకొని ఈ నెల 21వ తేదీన టెండరు ప్రక్రియ చేపట్టుటకు ఆర్ అండ్ బి శాఖ అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

**రాజన్న దర్శనాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు..**

రాజన్న దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బంది కలిగించకుండా జూన్ 15 నుండి శ్రీ భీమేశ్వర స్వామి ఆలయములో భక్తులకు దర్శనములు, అభిషేకములు, అన్నపూజాలు, కోడె మొక్కుబడి మొదలగునవి జరిపించుటకు నిర్ణయించినట్లు తెలిపారు. జూన్ 10లోపు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయము వద్ద భక్తుల సౌకర్యార్థము క్యూలైన్లు ఏర్పాటు మరియు వేద పాఠశాల ముందు స్థలములో శృంగేరీ శంకర మఠం ఖాళీ స్థలములో తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేసి అభిషేకములు, నిత్య కళ్యాణము మొదలనునవి నిర్వహించుటకు వీలుగా తగు ఏర్పాట్లు చేయుటకు ఆలయ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశములో రాజేశ్వర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ (సివిల్), ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ స్థపతి, దుర్గాప్రసాద్, ఆలయ ఈవో కే వినోద్,టి రాజేష్, రఘునందన్, శరత్ కుమార్, సురేష్ అర్చకులు దేవస్థానము వారు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com